నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 25, జూన్ 2024 16 పేజీలు




# హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలో అభివృద్ధికై రూ.7 కోట్లు మంజూరు


- సంబంధిత అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష
- పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం



16లో...

## సమస్యలను అధిగమించేలా...

# సాధికారత క్లబ్స్



- బాలికల్లో ధైర్యాన్ని నింపేందుకు చర్యలు
- ఒక్కొక్క తరగతి నుండి ఇద్దరు బాలికలకు క్లబ్స్‌లో ప్రాధాన్యత
- క్లబ్ చైర్మన్‌గా ప్రధానోపాధ్యాయుడు
- బాలికలకు శిక్షణ

ప్రభాతవార్త, సూర్యాపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలిక విద్యను ప్రోత్సహిస్తున్నాయి. నేటి సమాజంలో విద్యలో బాలికలదే పై చేయిగా కనిపిస్తుంది. వివిధ పరీక్షల ఫలితాలను పరిశీలిస్తే ఉత్తీర్ణత శాతంలో బాలికలదే ఎక్కువగా ఉంటుంది. పదవ తరగతి, ఇంటర్మీడియట్, పోటీ పరీక్షలు తదితర విద్యాపరమైన విషయాలను పరిశీలిస్తే బాలికలు ముందు వరుసలో ఉన్నారు. బాలికల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వము పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలను ప్రారంభించి బాలికల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నాయి. రెసిడెన్షియల్ పాఠశాలను కూడా ప్రారంభించి అన్ని రకాల సౌకర్యాలను కల్పించి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. ముఖ్యంగా బాలికల విద్యాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణను రూపొందించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నారు. యుద్ధ ప్రాతిపదికపై పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఆంగ్ల మాధ్యమాన్ని అమలు చేస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకము కొనసాగుతుంది. త్వరలో విద్యాసంస్థల్లో ఉచిత విద్యుత్తు సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించే ఆలోచన చేస్తుంది. విద్యాసంస్తలన్నింటికీ ఉచిత విద్యుత్తు అందించేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు కసరత్తు చేస్తుంది.

2లో...



# సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

- ప్రజల సమ్యలను వెంకనే పరిష్కరించాలి
- అధికారులకు దిశానిర్దేశం
- అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- కలెక్టర్ సి.నారాయణరెడ్డి

16వ పేజీలో...



16లో...

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ హనుమంతుకే జండగే

## బాగుపడ్డది ఎవరూ ..?

# బలియ్యేది ఎవరు.!

- నిధుల దుర్వినియోగంపై కూపీ లాగుతున్న విజిలెన్స్ శాఖ
- గందరగోళానికి గురవుతున్న సహకార శాఖ సిబ్బంది



భువనగిరి, ప్రభాతవార్త : క్షేత్రస్థాయిలోని వ్యవసాయ రైతాంగ క్షేమానికి చేయూత ఇవ్వాల్సిన కొన్ని సహకార సంఘాలు నిధుల దుర్వినియోగ ఆరోపణలు మూటకట్టుకోవాల్సిన దుస్థితి యాదాద్రి భువనగిరి జిల్లాలో నెలకొంది. గత కొంతకాలంగా ఆర్థిక పరిపుష్టి లేక నష్టాల బాటలో ఉన్న సహకార సంఘాలను బలోపేతం చేయాలన్న మహోన్నత లక్ష్యంతో గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలునిర్వహిణ బాధ్యతలను ప్రాథమిక సహకార సంఘాలకు అప్పగించింది. గత తొమ్మిదేండ్లగా సహకార సంఘాలకు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి మిల్లర్లకు ఎగుమతి చేసినందుకు ప్రభుత్వం నుంచి సుమారుగా 9 కోట్ల పై చిలుకు నిధులు విడతల వారీగా సహకార సంఘాల ఖజానాలో చేరాయి. ఇట్టి నిధులు సిబ్బంది వేతనాలకు ఇతర అత్యవసర సమయాల్లో మాత్రమే వినియోగించుకోవాలంటూ జూలై 22, 2017న రాష్ట్ర సహకార సంఘం కమీషనర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

2 లో..




# కల్యాణలక్ష్మికి ఎన్ని ఆటంకాలో..?

- చెక్కులేవి..? వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్..
- ఆర్డీవో కార్యాలయాల్లో కొన్ని, తహసిల్దార్ కార్యాలయంలో మరికొన్ని..
- నత్తనడకన జరుగుతున్న పనులు
- నిరాశకు గురవుతున్న లబ్దిదారులు

2లో...

చింతలపాలెం, ప్రభాతవార్త : ఆడ పిల్లకు పెళ్లి చేయాలంటే ఆషామాషీ కాదు. సవాలక్ష ఖర్చులుంటాయి. పేద, మద్య తరగతి కుటుంబాల్లో ఆడపిల్ల పెళ్లంటే బారమే మరి. అందుకే అలాంటి ఆడ పిల్లల తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ప్రతిష్టాత్మకంగా అమలు చేసింది. అంతా సవ్యంగానే జరుగుతున్నా .. ఇటీవల చెక్కుల పంపిణీలో ఆలస్యం జరుగుతుండటంతో లబ్దిదారుల్లో నిరాశ మొదలైంది. ప్రభుత్వం నుంచి రూ.లక్ష వస్తే ఆసరాగ ఉంటుందని భావించే తల్లిదండ్రులు చెక్కులు రాక ఇబ్బందులు పడుతున్నారు. వేల సంఖ్యలో పెండింగ్.. కొత్తవి సరేసరి.. తెలంగాణ అసెంబ్లీ ముందస్తు ఎన్నికలు, తర్వాత పార్లమెంట్ ఎన్నికలు, ఇలా అధికారుల సమయమంతా ఎన్నికల నిర్వహణతోనే సరిపోయింది.

# సాధికారత క్లబ్స్

మొదటి పేజీ తరువాయి

అంతేకాకుండా ఒక్కొక్క నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఎసీస, ఎస్టీ,, బీసీ, ఓబీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలను ఒకే చోట ఏర్పాటు చేయాలని ఆలోచనకు ప్రభుత్వం వచ్చింది. ఇందుకు కొడంగల్, మధిరను పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకున్నారు. స్థలాలను కూడా సేకరించారు. ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష చేసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుపై చర్చించారు. విద్య రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వము ముందుకు సాగుతుంది. ఒకవైపు బాలిక విద్యను ప్రోత్సహిస్తూ మరోవైపు వారి రక్షణకు చర్యలు తీసుకుంటుంది. సమస్యలను అధిగమించేందుకు, నేటి సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న లింగ వివక్ష, హింస, వేధింపులను బాల్య దశ నుండే ఎదుర్కొనేలా ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. బాలికలకు భద్రతను కల్పించేందుకు గాను ప్రభుత్వ పాఠశాలల్లో సాధికారత క్లబ్బుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. పోలీసు, విద్య శాఖల అధికారుల సమన్వయంతో ఈ క్లబ్బులు పనిచేస్తాయి. రోజురోజుకు బాలికలు లింగ వివక్ష, వేధింపులకు గురవుతున్నారు. అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. నేటి సమాజంలో చోటు చేసుకున్న పరిస్థితుల కారణంగా పాఠశాలలకు వెళ్లలేక మధ్యలోనే చదువు మానేస్తున్నారు. మంచి భవిష్యత్తు కలిగిన బాలికలు పలు కారణాలతో చదువుకు స్వస్తి పలకడంతో వారి జీవితం అంధకారంగా మారుతుంది. ఈ నేపథ్యంలోనే పాఠశాలల్లో బాలికల రక్షణలో భాగంగా సాధికారత క్లబ్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే కొన్నిచోట్ల క్లబ్స్ ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లాలో 1,239 పాఠశాలలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 1,994 పాఠశాలలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 901 పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో వేల సంఖ్యలో విద్యార్థులు చదువుకుంటున్నారు. బాలికల శాతం అధికంగా ఉంది. ఈ నేపథ్యంలో బాలికలు నిజజీవితంలో ఎదురవుతున్న సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పిస్తున్నారు. సాధికారత క్లబ్బుల ద్వారా బాలికల్లో ధైర్యాన్ని నింపుతున్నారు. క్లిష్ట పరిస్థితుల్లో తమను తాము ఎలా రక్షించుకోవాలో శిక్షణ ఇస్తున్నారు. పాఠశాలల్లో ఒక్కొక్క తరగతి నుండి ఇద్దరు తెలివిగల బాలికలు ఈ క్లబ్స్‌లో సభ్యులుగా ఉంటారు. వీరు పాఠశాలల బ్రాండ్ అంబాసిడర్స్‌గా వ్యవహరిస్తారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు క్లబ్బు చైర్మన్‌గా ఉంటారు. మహిళా ఉపాధ్యాయురాలు, షీ టీం ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. విద్య, పోలీస్ శాఖల సమన్వయంతో క్లబ్ నిర్వహణ జరుగుతుంది. బాలికలపై సమాజంలో ఏ విధమైన సంఘటనలు జరుగుతున్నాయో క్లబ్స్ సభ్యులకు తెలియజేస్తారు. బాలికల్లో ధైర్యాన్ని నింపేందుకు క్లబ్స్ సభ్యులతోపాటు పోలీస్ శాఖ అధికారులు కూడా సహకరిస్తారు. చట్ట పరంగా కూడా బాలికలకు రక్షణ కల్పిస్తారు. సూర్యాపేట జిల్లాలో ఇప్పటికే 100 పాఠశాలల్లో సాధికారత క్లబ్స్ ఏర్పాటు చేశారు. మలిదశలో మిగిలిన పాఠశాలల్లో క్లబ్స్ ఏర్పాటు చేయనున్నారు. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా పాఠశాలలతో పాటు గురుకుల, మోడల్ స్కూల్స్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో కూడా సాధికారత క్లబ్లను ఏర్పాటు చేస్తున్నారు. 2025 ఫిబ్రవరి వరకు ఈ క్లబ్స్ వివిధ కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉంటుంది. అందులో భాగంగానే కార్యాచరణను విద్యాశాఖ అధికారులు రూపొందించారు. 100, 1098, 181, 112 తదితర టోల్ ఫ్రీ నెంబర్‌లు పాఠశాలల్లో ప్రదర్శిస్తారు. సమస్యలను అధిగమించడంతోపాటు ధైర్యాన్ని బాలికల్లో నింపడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పిస్తారు. బాల్య వివాహాలను నిర్మూలించడం, లైంగిక దాడులను అడ్డుకోవడం తదితర అంశాలపై కూడా బాలికల్లో చైతన్యాన్ని, అవగాహనను కల్పించనున్నారు. బాలికలను ప్రతి ఒక్కరూ గౌరవించేలా ఈ క్లబ్స్ కార్యకలాపాలు దోహదపడతాయి. సమాజంలో మార్పు తెచ్చేందుకు, బాలికల్లో ఆత్మస్థైర్యాన్ని, ధైర్యాన్ని నింపేందుకు ఎదిగేలా చేసేందుకు క్లబ్స్ శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడతాయి. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వము పాఠశాలలను పటిష్ట పరచడంతో పాటు బాలిక విద్యను ప్రోత్సహిస్తూ వారి రక్షణ చర్యలను కూడా చేపడుతుండడంతో అన్ని వర్గాల వారు స్వాగతిస్తున్నారు. బాలికల భవిష్యత్తుకు బాటలు వేసేలా ప్రభుత్వము పాఠశాలల్లో వినూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుంది. సాధికారత క్లబ్స్ ఆశించిన లక్ష్యాలను సాధించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. తద్వారా బాలికలకు ప్రయోజనం కలగనుంది.

# బాగుపడ్డది ఎవరూ ..?

మొదటి పేజీ తరువాయి

లక్షలాది రూపాయల ధాన్యం కమీషన్ ప్రతి ఏటా సహకార సంఘాల్లో వచ్చి చేరుతుండడంతో వచ్చిన నిదులను ఎలా ఖర్చు చేయాలి అన్న దానిపై దృష్టి సారించి పెట్రోల్ బంకుల, ఇతర అభివృద్ధి పనులను చేపట్టే పనులకు కొన్నిసహకార సంఘాలు దృష్టి సారించాయి. ఇక్కడే అసలు ఉత్పన్నం అవుతుంది. పాలక వర్గ సభ్యులు వచ్చిన నిధులతో చేపట్టబోయే అభివృద్ధి పనులను తీర్మానాలు చేయాల్సి ఉన్నప్పటికి సదరు పనులు కొంతమంది పాలకవర్గ సభ్యులు తమ పేరు మీద చేసుకుని నిబంధనలకు విరుద్ధంగా ఇంజనీరింగ్ పనులు చేవడుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఇటీవల జిల్లా పరిధిలోని కొన్ని సహకార సంఘాల్లో నిబంధనలకు విరుద్ధంగా అంచనాలు తయారు చేసుకుని పాలకవర్గ సభ్యులే తమ పేరిట తీర్మానాలు చేసుకుని నిధుల దుర్వినియోగంకు పాల్పడుతున్నారంటూ జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన సంఘటనలు సైతం జిల్లాలో లేకపోలేదు. ప్రభుత్వం విడుదల చేసే లక్షలాది రూపాయలతో చేపట్టే ఇంజనీరింగ్ పనులు రిటైర్డ్ ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతుండడంతో నిధుల దుర్వినియోగానికి ఆస్కారం ఏర్పడుతుందని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇటీవల జిల్లా స్థాయి కో.ఆపరేటివ్ అధికారికి అనేక ఫిర్యాదులు వెళ్ళాయి. సహకార సంఘాలకు ఆర్థిక పరిపుష్టి కల్పించాలనే లక్ష్యంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ళ నిర్వహణ చేపట్టినట్లు విదుదల చేస్తున్న లక్షల రూపాయలతో దీర్ఘకాలంలో రైతులకు ప్రయోజనం కలిగే పనులపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొన్ని సహకార సంఘాల్లో వెల్లువెత్తుతున్న నిధుల దుర్వినియోగం ఆరోపణలపై కూపీ లాగేందుకు విజిలెన్స్ శాఖ దృష్టి సారించినట్లు సమాచారం. నిబంధనలను విస్మరిస్తూ ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపేందుకు జిల్లా సహకార శాఖ ఉన్నతాధికారులుక్షేత్రస్థాయిలో విచారణ జరిపించేందుకు ఒక ప్రత్యేకాధికారిని నియమించినట్లు జిల్లా సహాయ సహకార అధికారి తెలిపారు.

# కళ్యాణలక్ష్మికి ఎన్ని ఆటంకాలో..?

మొదటి పేజీ తరువాయి

అందుకే కళ్యా ణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తులు పెండింగ్ పడ్డాయి. అయితే అసెంబ్లీ ఎని ్నకలకు ముందు లబ్దిదారులు చేసుకున ్న దరఖాస్తులకుగాను నూతనంగా ఏర్పడిన కొత్త ప్రభుత్వం దరఖాస్తుల మీద ఎంఎల్ఏ సంతకాలు చేసినప్పటికీ ఆర్డీవోల వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. సుమారు 6, 7 నెలలు అవుతున్నా ఇంతవరకు లబ్దిదారులకు చెక్కులు అందలేదు. వాటిని అధికారులు పరిశీలించేదెన్నడు..వాటికి మోక్షం లభించేదెన్నడు..అనే రీతిలో లబ్దిదారులు నిరాశకు గురవుతున్నారు.

**ఇంకెన్ని రోజులు వేచి చూడాలో...?**

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు అలా ముగిశాయో లేదో ..మళ్లీ స్థానిక ఎన్నికల తంతు. అనుకునే సరికి వరుస ఎన్నికలు అవడంతో పరిపాలనకు ఇబ ్బందిగా ఉందని రేవంత్ ప్రభుత్వం ఎని ్నకలకు కాస్త బ్రేక్ ఇచ్చింది. అయినప్పటికీ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం జరుగుతుందని అనుకుంటే నత్తనడకనగానే కొనసాగుతుంది. ఇంకెన్ని రోజులకు ఆర్డీవో మోక్షం చూపుతారో అర్థంకాని పరిస్థితి నెలకొంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు దరఖాస్తు చేసుకున్న లబ్ ్ధదారులు వెళ్లి తహసిల్దా ్ద ర్ కార్యాలయంలో అడుగుతుంటే ఆర్డీవో కార్యా ్యలయానికి పంపించామని అధికారులు సమాధానం ఇస్తున్నారని లబ్దిదారులు వాపోతున్నారు.

# సాగర్ డ్యాం ఎస్పీఎఫ్ ఇన్‌చార్జ్‌గా ఎస్.ఐ. విజయకుమార్



నాగార్జునసాగర్, ప్రభాతవార్త, జూన్ 24 : నాగార్జునసాగర్ డ్యాం భద్రతా విభాగంలో ఇన్‌చార్జ్‌గా విధులు నిర్వహిస్తున్న భాస్కర్‌రెడ్డి తెలంగాణ అసెంబ్లీకి బదిలీ అయిన సందర్భంగా సోమవారం ఆయన నాగార్జునసాగర్ నుండి అసెంబ్లీకి వెళ్లారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ ఎస్పీఎఫ్‌లో ఎస్.ఐ.గా విధులు నిర్వహిస్తున్న విజయ్‌కుమార్‌కు ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఎస్.ఐ. విజయ్‌కుమార్ మాట్లాడుతూ బదిలీల్లో భాగంగా నాగార్జునసాగర్ డ్యాం సీఐగా భాస్కర్‌రెడ్డి అసెంబ్లీకి వెళ్లారు ప్రభుత్వం డ్యాం ఎస్పీఎఫ్ కొత్త అర్ఐని నియమించే వరకు ఎస్.. విజయ్‌కుమార్ విధ/లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రజావాణిలో 108 దరఖాస్తులు



సమస్యలు పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

ప్రభాతవార్త, సూర్యాపేట: ప్రజావాణిలో ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్.ప్రియాంక, బి.ఎస్.లతలతో కలిసి పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 68, డిఆర్‌డిఓ 07, డిపిఓ 6, అలాగే ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 27, మొత్తం దరఖాస్తులు 108 అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి.మధుసూదన్ రాజు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డి.ఈ.ఓ అశోక్, సిపిఓ కిషన్, డిఎస్‌ఓ మోహన్ బాబు, డిఎంఓ శర్మ, ఇంజనీరింగ్ అధికారులు, అర్జీదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి నాయకత్వం వహించాలి




కలెక్టర్ నారాయణ రెడ్డి

ప్రజావాణి కార్యక్రమంలో ధరఖాస్తుల స్వీకరణ

నాంపల్లి, 24జూన్, ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామానికంతటికీ నాయకత్వం వహించాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సూచించారు. ప్రజావాణి ప్రారంభించిన మొదటి రోజు సోమవారం నాంపల్లిలో జరిగిన కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. ప్రతి గ్రామంలో ఉన్న ప్రజల సమస్యలను తీర్చాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం మండల కేంద్రంలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి ఫిర్యాదును స్వీకరించి సమస్యలను తీర్చవలసిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని అన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి పథకం ప్రజలకు అందేలా చూడాలన్నారు. సమస్యలను పరిష్కరించకుండా ,విధులకు సక్రమంగా హాజరు కాకుండా ఉన్న అధికారులపై వేటు తప్పదని హెచ్చరించారు. గ్రామాలలో శానిటైజేషన్, విద్య ,వైద్యం ,త్రాగునీరు తదితరాలు అన్ని సక్రమంగా నిర్వహించాలని అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు లేకుండా కార్యదర్శి చూడాలని, ధరణి సమస్యలను కూడా చూడాలని ,గ్రామం అంతటా కార్యదర్శికి పట్టు ఉండాలన్నారు. మండలంలో ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం ధరఖాస్తులు 49రాగా, అందులో 33 ధరణి సమస్యపైనే వచ్చాయి. ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో సుబ్రమణ్యం, మండల ప్రత్యేక అధికారి సర్వేలాండ్ రికార్డుల ఏడి శ్రీనివాస్, ఎంపిపి ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ దేవ్‌సింగ్, ఎంపిడీవో స్వర్ణకుమారి, మండల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు వ్యక్తుల అదృశ్యం కేసులో ఒక వ్యక్తి మృతేదహం లభ్యం





– పరారీలో మరో వ్యక్తి

*నాగార్జునసాగర్, ప్రభాతవార్త, జూన్ 24:*

నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక హిల్‌కాలనీలో శనివారం అర్ధరాత్రి ఇద్దరు వ్యక్తులు అదృశ్యమైన ఘటనలో ఒక వ్యక్తి హత్యకు గురై మృతి చెందిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే హిల్‌కాలనీలో నూతనంగాప్రారంభించిన ఒక పాఠశాలలో భవన నిర్మాణానికి సంబంధించి పని చేస్తున్న ఇద్దరు వ్యక్తులు శనివారం రాత్రి అదృశ్యమైన ఘటన తెలిసిందే. అయితే స్థానికుడైన రెహమాన్ ఎలక్ట్రీషియన్‌గా నూతన భవన నిర్మాణంలో పని చేస్తుండగా అదే భవనం సముదాయ మైదనా భూమిలో సోమవారం మృతదేహంగా కనిపించడం స్థానికులను కలిచి వేసింది. దీంతో పోలీసులు, రెవిన్యూ అధికారులతో పంచానామ నిర్వహించి భూమిలో పాతిన మృతదేహాన్ని బయటకు తీశారు. రెహమాన్ మృతికి గలకారణం రాజమండ్రి నుంచి వచ్చిన ఒక గుర్తు తెలియని వ్యక్తి అక్కడ రెహమాన్‌తో కలిసి పని చేస్తుండగా వారిద్దరి మధ్య రాత్రి సమయంలో వాదోపవాదనలు జరిగి ఉండవచ్చని దీంతో అతను రెహమాన్‌ను హత్య చేసి మృతదేహాన్ని అక్కడే భూమిలో పాతిపెట్టి పారిపోయిఉంటాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో పోలీసులు దీనిని హత్య కేసుగా నమోదు చేసి ప్రాథమిక నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తుంది. హత్యకు గురై మృతి చెందిన వ్యక్తి తరుపు కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలంటూ రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగి నిరసన వ్యక్తం చేయడంతో భవన యజమాని వారికి పది లక్షల రూపాయలు నష్టపరిహారంగా చెల్లించడంతో వారు ధర్నాను విరమించారు. అయితే హత్య చేసిన గుర్తు తెలియని వ్యక్తి ఎటు వెళ్లడనేది మిస్టరీగా మారింది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా కమలా నెహ్రూ ఆస్పత్రికి తరలించారు.

## మూత పడిన ప్రాథమిక పాఠశాల పునప్రారంభం

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 24:*

అనుముల మండలం చల్మారెడ్డిగూడెం కాంప్లెక్స్ పరిధిలో ఉన్న కొరివేనిగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గత ఐదేళ్లుగా మూతపడింది. అట్టి పాఠశాలను గ్రామపెద్దలు, యువకులు, తల్లి తండ్రుల సహకారంతో ప్రధానోపాధ్యాయులు తీగల మల్లీఖార్జున్ ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపై తీసుకొచ్చి ఒప్పించడంతో సోమవారం పాఠ శాలను గ్రామ పెద్దలు, యువకులు, తల్లితండ్రులతో కలిసి చల్మారెడ్డి గూడం స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ముదుసు ప్రకాష్ పున ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడతూ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు, నోట్ పుస్తకాలను



సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామం నుంచి బాల బాలికలను దూర ప్రాంతాలకు పంపించ కుండా గ్రామంలోని పాఠశాలకు పంపిస్తే మని , పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుదలకు తమ వంతు సహాయ సహాకారాలు అందిస్తామని తల్లి తండ్రులు ఈసందర్బంగా తెలిపారు. కార్యక్రమంలో సీఆర్‌పీ పగిడిమర్రి శ్రీనివాస్, గ్రామస్తులు విద్యార్థుల తల్లి తండ్రులు రవి, సైదులు, కాశీరాం, లక్ష్మణ్, శంకర్, స్వామి, కాశమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ద్వారా సమస్యలు సత్వర పరిష్కారం: ఆర్‌డీవో శ్రీనివాస్‌రావు

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 24:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి ప్రజావాణి ఏర్పాటు చేసిందని మిర్యాలగూడ ఆర్‌డీవో శ్రీనివాస్‌రావు అన్నారు సోమవారం అనుముల ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణిని పరిశీలించి అనంతరం మాట్లాడుతూ నప్రజా వాణి ద్వారా ప్రజలు ఇచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించనున్నట్లు తెలిపారు. అనుముల మండలంలో ప్రజావాణికి సంబంధించి 24 ధరఖాస్తులు వచ్చాయని వాటిని వెంటనే పరిష్కరించామని, రెవిన్యూ సంబంధించినవి



మూడు వినతులు రాగా తహసీల్దార్‌కు పరిష్కారం కోసం బదిలీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కందుల సత్యనారాయణ, ఎంపీడీవో సుజాత, హెచ్‌ఎమ్ గుండా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*బీబీనగర్, జూన్ 24 ప్రభాతవార్త*

బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన సిపిఎం నాయకులు టంటం వెంకటేశం ఆదివారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎంపిటిసి గోలి నరేందర్‌రెడ్డి సోమవారం మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తనవంతు సహాయంగా సమకూర్చిన రూ.10 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హోళియా దాసరి రాష్ట్ర అధ్యక్షులు టంటం జహంగీర్, ఎంపిటిసి టంటం భార్గవ్, వార్డు సభ్యులు రఘు, ఉప్పలాంటి రమేష్, కాసుల వెంకటేశం, పిట్టల శ్రీనివాస్ తదితరులున్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*బీబీనగర్, జూన్ 24 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1998–99 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమా3వరం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మహేష్, ఎం.కృష్ణ, సిహెచ్.కృష్ణ, మహేందర్‌రెడ్డి, శ్రీశైలం, ఆనందరెడ్డి, రాజు, సాగర్, బస్వరాజ్, మల్లేశం , శ్రీను, కిషన్ తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్‌తో పాడి ఎద్దు మృతి

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన కప్పల వెంకన్న అనే రైతు సోమవారం తన ఎద్దును మేత కొరకు వదలగా సమీపంలో గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర కరెంటు తగలటంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు మృతితో తను ఆర్థికంగా నష్టపోయానని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

## వ్యాపారస్థులకు జరిమానా

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 24:*



నిబందనలకు విరుద్దంగా రోడ్డును అక్రమించిన వ్యాపారస్థులకు జరిమానాతో చర్యలు ఉంటాయని హాలియా మున్సిపాలిటీ కమీషనర్ ఎమ్‌డీ మున్వర్‌అలీ అన్నారు. సోమవారం హాలియా మున్సిపాలిటీలో తనిఖీలు నిర్వహించి రోడ్డు అక్రమించి వ్యాపారాలు నిర్వహించే వారికి 2,000 రూపాయల జరిమానాను విధించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు కలిగిస్తూ రోడ్డును అక్రమించి వ్యాపారాలు నిర్వహించే వారికి జరిమానాలు తప్పవని వారు హెచ్చరించారు. ఆయన వెంట హాలియా ఎస్.ఐ. సతీష్‌రెడ్డి, మున్సిపాలిటీ, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## దండుమల్కాపురంలో దారి దోపిడి

*చౌటుప్పల్, జూన్ 24 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ శివారులో జాతీయ రహదారిపై రాత్రి సమయంలో కారులో నిద్రిస్తున్న వ్యక్తుల వద్ద నుంచి గుర్తు తెలియని వ్యక్తులు దారి దోపిడీకి పాల్పడిన సంఘటన ఆదివారం మధ్యరాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లాకు చెందిన కాట్రాల ఉపేందర్ తన అత్తగారు ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తన స్నేహితుడైన వీరబాబుతో కలిసి టిఎస్04 ఎఫ్‌డి 7954 టాటా కారులో పశం పావని నుంచి తీసుకున్న రూ.1.48 లక్షలు, కాట్రాల శ్రీను నుంచి రూ.73 వేలను తీసుకుని వెళ్తున్నారు. రాత్రి సమయం కావడంతో స్వాతి దాబా సమీపంలో టిఫిన్ చేసి అక్కడే కారులో పడుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు కారులో నిద్రిస్తున్న వారి వద్ద నుంచి నగదును అపహరించుకెళ్లారు. చోరీ జరిగిన విషయాన్ని తెలుసుకున్న పోలీసులు సమీపంలోని సిసి ఫుటేజ్‌లను పరిశీలించగా యాక్టివా వాహనంపై గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి చోరీ చేసినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## రైలు కింద పడి వ్యక్తి మృతి

*బీబీనగర్, జూన్ 24 ప్రభాతవార్త*





బీబీనగర్ మండలం రంగాపురం గ్రామ సమీపంలో అదే గ్రామానికి చెందిన తుమ్మల నరేందర్‌రెడ్డి(57) సోమవారం ఉదయం రైలు కింద పడి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, రైల్వే సిబ్బంది తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమావరం ఉదయం 9.30 గంటల సమయంలో ఇంటి నుంచి బయలుదేరిన మృతుడు గుర్తు తెలియని రైలు కింద పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య పద్మ, కుమారుడు రాకేష్‌రెడ్డి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి చేసిన ఒత్తిళ్ల మూలంగా ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపించారు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఆస్పత్రికి తరలించారు.

# నీట్ పరీక్ష ఫలితాలను రద్దు చేసి తిరిగి నిర్వహించాలి

**కోదాడ ప్రభాతవార్త:** నీట్ పరీక్ష పత్రాల లీకేజీపై ప్రధాని మోడీ స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో సోమవారం పీడీఎస్‌యు, పీవైఎల్ ఆధ్వర్యంలో మోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రవి, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చందర్రావు పాల్గొని మాట్లాడుతూ.. దేశంలోని 24 లక్షల మంది విద్యార్థులు డాక్టర్ చదువుల కోసం నీట్ పరీక్షలు రాశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నీట్ పరీక్ష పత్రాలు లీకేజీ జరిగి 24 లక్షల మంది విద్యార్థులను అన్యాయంకు గురిచేసిందని, దానికి కారుకులైన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కనీసం స్పందించకుండా విదేశాల్లో తిరుగుతూ ప్రధాని పబ్బం గడుపుకుంటున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మోదీ అంటేనే నిజాయితీ, నిబద్ధత అని చెప్పుకునే బీజేపీ ప్రభుత్వం నేడు లీకేజీలతో పాలన కొనసాగిస్తూ విద్యార్థుల ఆత్మహత్యలకు కారకులు అవుతున్నారని వారు అన్నారు. వెంటనే నీట్ పరిక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని, ఎన్టియేను ప్రక్షాళన చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు తెలుగు విద్యార్థులకు జరిగిన అన్యాయం పట్ల కనీసం స్పందన లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే తెలుగు రాష్ట్రాల్లోనికి కేంద్ర మంత్రులు



స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. నీట్ పరీక్ష పత్రాలు లీకేజీ పట్ల దేశ ప్రధాని స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా దశల వారి ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు జిల్లా నాయకులు వేణు, పీడీఎస్‌యు, పీవైఎల్ కోదాడ టౌన్ నాయకులు హరీష్, హుజాఫ్ అల్లీ, నవీన్, రాకేష్, వివేక్, పవన్, అభిలాష్, సాయి సోహన్, సోమేష్, యశ్వంత్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ భూములు కౌలు వేలం

**కోదాడ ప్రభాతవార్త:** మండల పరిధిలోని తమ్మర బండ పాలెం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయం భూముల కౌలు వేలం పాట గ్రామ పెద్దలు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయ ఆవరణలో సోమవారం నిర్వహించబడింది. మిర్యాలగూడ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ ఈశం రమేష్ ఆధ్వర్యంలో ఈ వేలం నిర్వ హించారు. దేవాలయం భూములు(కౌలు) వేలం మొత్తం రూ.6,48,000కు పలువురు రైతులు వేలంలో రక్షించుకున్నారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈసారి రెట్టింపు పాట పాడి దేవాలయ అభివృద్ధికి సహకరిస్తున్న రైతులకు దేవాలయ కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ బత్తినేని వేణు, దేవాలయ



ఈవో తుమ్మల వెంకట చలపతి, శంబిరెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు సామా రాధ కృష్ణారెడ్డి, మాజీ చైర్మన్ కనగల శ్రీధర్, బొల్లు ప్రసాద్, కనగాల రవి, కేఎల్ఎన్ ప్రసాద్, సజ్జ వెంకటేశ్వరరావు, మందరపు బిక్ష మయ్య, కోదాడి లక్ష్మీనారాయణ, సామినేని నరసింహారావు పాల్గొన్నారు.

# గోవర్దన్ మృతి భాదాకారం

**: సిపిఎం జిల్లా కార్యదర్శి**

**చిలుకూరు, జూన్ 24 ప్రభాతవార్త :**



ఎలుగూరి గోవర్ధన్ మృతి భాదాకారణం అని సిపిఎం జిల్లా పార్టీ కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి ఆనారోగ్యంతో మృతి చెందిన గోవర్దన్ బౌతికగాయాన్ని సోమవారం మృతుని నివాసంలో సందర్శించి సంతాపం తెలిపి నివాళులర్పించారు. గోవర్దన్ మృతి పార్టీకి తీరనిలోటని కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెనేపల్లి వెంకటేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య, సిపిఎం నాయకులు నాగటి రాములు, రాపోలు సూర్యనారాయణ, వేనేపల్లి వెంకటేశ్వరరావు, జూలకంటి కోండారెడ్డి, జూలకంటి విజయలక్ష్మీ, స్టాలాన్ రెడ్డి, వెంకటరెడ్డి, కొండయ్య, రమేష్ తదితరులున్నారు.

# కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**నడిగూడెం,జూన్24, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీల్లో పనిచేసే కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని మండల సీఐటీయూ కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. ఈ మేరకు ఈ నెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జరప తలపెట్టిన ధర్నాలో అధికంగా గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. చాలిచాలని వేతనాలతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా పారిశుద్ధ్య కార్మికుల సర్వీసు క్రమబద్ధీకరణ జరగలేదని అన్నారు. నెలకు రూ.8,500 చెల్లించే వేతనం సరిపోక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. నెలకు రూ.26వేల వేతనం ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారానికై జరపతలపెట్టిన ధర్నాలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కళ్యాణ మండప నిర్మాణానికి రూ.10వేలు విరాళం

**నడిగూడెం,జూన్24, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన నడిగూడెంలో శ్రీకోదాండ రామస్వామి దేవాలయ కళ్యాణ మండప నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. కాగిత రామచంద్రాపురం గ్రామానికి చెందిన అలుగుబెల్లి హనుమారెడ్డి రూ.10,116లు విరాళాన్ని సోమవారం అందజేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటరత్నం, సభ్యులు వెంకన్న, దయాకర్ తెలిపారు. కళ్యాణ మండప నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# సేంద్రియ ఉత్పత్తులకు డిమాండ్

**నడిగూడెం,జూన్24, ప్రభాతవార్త :** సేంద్రియ ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని అభ్యుదయ రైతు ఏలేటి వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని సిరిపురం గ్రామంలో నాబార్డ్ ఆర్థిక సహకారంతో పొదుపు సంఘాల మహిళలకు నిర్వహిస్తున్న సేంద్రియ వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయం చేయాలన్నారు. అధిక ఆదాయం పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకటేశ్వర్లు, శిక్షణా కో.ఆర్డినేటర్ గోపి, పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.






# ఈసీసీఈపై మూడు రోజులపాటు అవగాహన సదస్సులు

**అనంతగిరి ప్రభాతవార్త:**



నూతన జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రతిష్టంగా అమలు పరుచుటకు కోదాడ ప్రాజెక్టు సిడిపిఓ పారిజాత ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్ సృజన అంగన్వాడీ టీచర్లకు ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్(ఈసీసీఈ)పై మూడు రోజులపాటు ట్రైనింగ్ ఇవ్వనున్నారు. మొదటి రోజులో భాగంగా బుధవారం కోదాడ ప్రాజెక్టు కార్యాలయం నందు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ ట్రైనింగ్‌లో పిల్లలకు అభివృద్ధి క్షేత్రాలు, అభ్యసన మూలాలపై అనగా పిల్లలకు ఆటపాటల ద్వారా, ప్రకృతి సందర్శన ద్వారా వస్తువులను చూపిస్తూ పిల్లల నైపుణ్యాలను ఎలా డెవలప్మెంట్ చేయవచ్చునో అనే అంశంపై ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ మంగ, రజిని, పోషణ అభియాన్ టీం పరిద్, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యలన్నీ పరిష్కరణ కృషి

**-ఆర్డీవో సూర్యానారాయణ**



**మునగాల ప్రభాతవార్త:** రైతుల భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కోదాడ ఆర్డీవో సూర్యానారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మునగాల మండల వ్యాప్తంగా భూ సమస్యల మీద ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న రైతుల సమస్యలను వారం రోజుల్లో పరిష్కారం చేయనున్నట్లు చెప్పారు. సమస్యల పరిష్కారంలో భాగంగా సోమవారం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న పలు రైస్ మిల్లులను పరిశీలించి ధాన్యం నిల్వ ఉంటుందని సిఎంఆర్‌కు పంపవలసిన బియ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా పంపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తహసిల్దార్ ఆంజనేయులు, ఆర్ఐ రామారావు పాల్గొన్నారు.

# దండోరా రజితోత్సవాలకు తరలండి

**నడిగూడెం,జూన్24, ప్రభాతవార్త :** జూలై 7న హైద్రాబాద్‌లో నిర్వహించే దండోరా రజితోత్స వాలకు మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర ఎమ్మార్పీఎస్ కార్యదర్శి బాణాల అబ్రహం కోరారు. ఆయనకు సోమవారం కోదాడ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్‌గా నియమించారు. ఈ సందర్భంగా అబ్రహం మాట్లాడుతూ .. గ్రామాల్లో పర్యటించి ఎమ్మార్పీఎస్ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 1994లో ఏర్పడిన దండోర ఉద్యమం 30 సంవత్స రాలుగా మాదిగ జాతి అభివృద్ధికి పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. దళిత గిరిజన అణగారిన వర్గాలకు న్యాయం చేయడమే ఎమ్మార్పీఎస్ లక్ష్యం అని అన్నారు. జూలై 7న జరిగే దండోర రజితోత్స వాలకు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పల్లె పల్లెలో రేవంత్‌రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం





బీబీనగర్, జూన్ 24 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో రైతులకు ఏక కాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని నిర్ణయం తీసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా, రాహుల్‌గాంధీ, సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాలమల్లయ్య, మంద పెంటయ్య, పెంటబోయిన రాము, పెంటబోయిన నర్సింహా, రాముడి ఎల్లారెడ్డి, మంద మాధవులు, కొలను సాయిరెడ్డి, అప్పిడి నర్సిరెడ్డి, పల్లె మల్లారెడ్డి, పల్లె జంగారెడ్డి, పంజాల ఆంజనేయులు, తోట మహేష్, కడెం లతా రాజేష్‌బాబు, రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, సింగల్‌విండో డైరెక్టర్ వాకిటి సంజీవరెడ్డి, దేవస్థాన కమిటీ చైర్మన్ దేశం శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి దేశ ముత్యాలు, అరిగె వెంటకేశం, వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి, బండమీది జంగయ్య, కడెం బక్కయ్య, బండమీది జ్యోతి శ్రీరామ్, మంద నాగేంద్రబాబు, అరిగె పోశయ్య, మంద నాగేంద్రబాబు, బొబ్బిలి అంజయ్య, దుమ్మిడికె బాలనర్సింహా, కొండల్; నర్సింగ్‌రావు, ప్రసాద్, బాషబోయిన బాలరాజు, ముత్యాలు, నర్సింహా, వేణు, కడెం కిరణ్, పెంటి, మంద భాస్కర్, లింగస్వామి తదితరులున్నారు. అదే విధంగా రాఘవాపురంలో రైతు బంధవులు తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిల చిత్ర పటాలకు రైతులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పొటోళ్ల శ్యామ్‌గౌడ్, ఆగమయ్యగౌడ్, రక్తని కృష్ణ, అంబటి చంద్రయ్య, కృష్ణ, చంర్దయ్య, కిషోర్, యాదగిరి, శ్రీకాంత్, అశోక్, పాండు, సంతోష్, కిషన్, రవి తదితరులున్నారు. మహాదేవపపురంలో నిర్వహించిన పాలాభిషేకంలో దండం ప్రభాకర్, జియాపల్లిలో కొలిచెల్మె శ్యామ్, మన్నె రాజేశ్వర్, బాలరాజుల ఆధ్వర్యంలో, జైనపల్లిలో దూడల మధు, నరేందర్‌రెడ్డి, ఆరుముళ్ల రాజు, గంగరి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో పాలాభిషేకాలు నిర్వహించారు. మక్త అనంతారాంలో దర్నాబోయిన జంగయ్య, శంకరయ్య, శ్రీరామ్ జంగయ్య, కనకబోయిన నర్సింహా, బాలబోయిన బాల నర్సింహా, కిరణ్, బాలనర్సిహా తదితరులున్నారు.

## నల్లగొండ వార్త



## ఘనంగా మహా కుంభాభిషేకం

నల్లగొండ అర్బన్,ప్రభాతవార్త:



నల్గొండ పట్టణంలోని పానగల్లో గల శ్రీ ప్రహ్లాద వరద లక్ష్మీ నరసింహస్వామి మందిర వారోత్సవాల ముగింపులో భాగంగా సోమవారం శ్రీ శంకర గోశాల నందు శ్రీ ప్రహ్లాద వరద లక్ష్మీ నరసింహ స్వామి వారికి మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహ స్వామికి మండప పూజ, అలంకరణ, బలి నివేదన, మహా పూర్ణావతి, శాంతి కళ్యాణలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వినియోగం గావించారు. ఈ కార్యక్రమంలో దవేఆలయ కమిటీ సభ్యులు రాపోలు శ్రీనివాస్, రామాంజనేయులు, భాస్కర్ రెడ్డి, గణేష్, వెంకట్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పంచమ వార్షికోత్సవ వేడుకలు

చౌటుప్పల్, జూన్ 24 ప్రభాతవార్త



చౌటుప్పల్ పట్టణంలోని పాటిమీది భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో పంచమ వార్షికోత్సవ వేడుకలను సోమవరపు సత్తయ్య-వెంకటమ్మల దంపతులు సోమవారం ఘనంగా నిర వ్రహించారు. ఆలయంలో మమాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్ర వోభవములను ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఆలయ అధ్యక్షులు సందగళ్ల నగరాజు, ఊడుగు రమేష్, కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్, ఎండి.బాబా షరీఫ్, బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, తాడూరి శిరీష పరమేష్, పోలోజు శ్రీధర్‌బాబు, సుర్వి నర్సింహా, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, ఊడుగు మల్లేశం, ఆలయ అర్చకులు పెద్ది కిషోర్‌కుమార్ తదితరులున్నారు.

## ఘనంగా గణపతి పూజలు

నలగొండ అర్బన్ ప్రభాతవార్త:




నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులోని మర్రిగూడ వద్ద గల శ్రీ కళ్యాణ కనకదుర్గమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సుప్రభాతం, వేద పాయనం, గణపతి పూజ, అంకురార్పణ, అఖండ దీపారాధనను దేవాలయ ప్రతివాణాచార్యులు పర్వతం రామకృష్ణ చార్యుల మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రతిష్టాపనమహోమం, ఉత్సవ విగ్రహ పాలకి సేవ, గణపతి పూజ, హోమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జెర్రిపోతుల సైదులు గౌడ్, సభ్యులు జెర్రిపోతుల శ్రీ దుర్గా, జెర్రిపోతుల కార్తీక్ గౌడ్, ఋత్వికులు అకవరం ఉదయ్ కుమార్, అర్చకులు తిరందాసు శ్రవణ్, సురికి మారయ్య, కలగొని శ్రీను, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వినికిడి లోపం ఉన్న నవజాత శిశువులకు నాణ్యమైన జీవితం అందించడమే లక్ష్యం

: వికాస్ బాటియా

బీబీనగర్, జూన్ 24 ప్రభాతవార్త



వినికిడి లోపం ఉన్న పిల్లలకు మంచి నాణ్యమైన జీవితాన్ని అందించడమే లక్ష్యమని ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డా॥వికాస్ బాటియా అన్నారు. బీబీనగర్‌లోని ఎయిమ్స్ ఆస్పత్రిలో నియోన్ నాటల్ ఇయరింగ్ స్క్రీనింగ్ ప్రొగ్రాంలో భాగంగా సోమవారం ఓఎఈ బిఈఆర్‌ఎ గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినికిడి లోపం ఉన్న వనజాత శిశువు కోసం అత్యాధునిక సాంకేతికత స్రీ 2నిను అమర్చినట్లు తెలిపారు. ఈ సౌకర్యాన్ని పిల్లలకు ఉపయోగించుకోవాలని ప్రజలను కోరారు. కొత్త ఓఎఈ బిఈఆర్‌ఎ ద్వారా నవజాత శిశువుల్లో నొప్పి లేకుండా వేగంగా వినికిడి అంచనాలను గుర్తించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ డా॥రాహుల్ నారంగ్, డా॥సంగీత సంపత్, నితిన్, అశోక్, జాన్ మెడికల్ సూపరిండెంట్ డా॥అభిషేక్ చంద్ర, అరోరా డా॥శ్యామల తదితరులున్నారు.

## డిండి భూసమస్యపై ప్రజావాణిలో వినతి

డిండి, జూన్ 24,ప్రభాతవార్త




సోమవారం రోజున రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాలు చేపట్టడంతో గుండ్లపల్లి డిండిలో సుమారుగా 450 ఎకరాల రైతుల భూమి దాదాపుగా 250 కుటుంబాలు 2009 సంవత్సరాని కంటే ముందు రైతులు బ్యాంకులలో క్రాఫ్ లోన్స్ తీసుకొని పట్టాదారులుగా ఉన్నటువంటి రైతులు నల్గొండ జిల్లా ఇరిగేషన్ శాఖ పేరు మీదుగా ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా ఇరిగేషన్ శాఖ పేరు మీదుగా భూములు బదలాయింపు కావడంతో రైతులు లబోదిబోమంటూ ఆ రోజు నుంచి ఈరోజు వరకు అనేక రకాలుగా గత ప్రభుత్వంలో ఎన్నో రకాల వినతులు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా అందజేసినప్పటికీ ఇప్పటికి కూడా ఫలితం లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు గత వారం కిందట మహాత్మ జ్యోతిబాపూలే ప్రజాదర్బార్లో రైతుల భూముల విషయంపై వినతి పత్రాలను అందజేశారు. సోమవారం రోజున మండల ప్రజావాణిలో కూడా గ్రామ భూమి సమస్యల పైన వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నల్లగంతుల రవి, ఎడమ ఎల్లయ్య, వావిళ్ళ సలయ్య లట్టుపల్లి శివ, వంగాల ప్రవీణ్ రెడ్డి, శ్రీరాములు రాము ఎండి అబ్దుల్ లింగమ్మ రమేష్ సైదులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ నిర్వహించాలని నిరుద్యోగుల ఆందోళన

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**మెగా డీఎస్సీ నిర్వహించాలని కోరుతూ సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కేటీ టు పీజీ గ్రంధాలయం ఎదుట నిరుద్యోగులు ఆందోళన నిర్వహించారు. గ్రూప్ 1, గ్రాప్ 2 పోస్టుల భర్తీ, టీచర్ల బదిలీల ద్వారా పలు పాఠశాలలో భారి టీచర్ పోస్టుల ఖాలీలు ఏర్పడుతున్నాయని వాటిని మెగా డీఎస్పీ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నిరుద్యోగ యువకులు రాజు, భరత్, సాయిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సమిష్టి కృషి

## ఎమ్మెల్సీ అలుగుబెల్లి, ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్,జూన్ 24,(ప్రభాతవార్త)

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సమిష్టి కృషి అవసరమని, అందుకు అందరూ కలిసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలు పేర్కొన్నారు. టియస్ యుటిఎఫ్ కట్టంగూర్ మండలశాఖ ఆధ్వర్యంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థిని విద్యార్థుల ప్రతిభా పురస్కారాల అందజేసే కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ తమ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం ప్రభుత్వ పాఠశాలల పటిష్టతతకు ఎంతో కృషి చేస్తుందన్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి, పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు, సర్వీస్ పర్సన్ల నియామకం కోసం ముఖ్యమంత్రితో మాట్లాడి తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరగడానికి ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా 10వ తరగతిలో మండలంలో 9.7జిపిఎ సాధించి మొదటి ర్యాంకు పొందిన ముగ్గురు విద్యార్థులను ఒక్కొక్కరికి రూ.4వేల నగదు బహుమతి, మండలంలోని 12 పాఠశాలల ప్రథమ ర్యాంకు వచ్చిన



విద్యార్థులను గ్రంథాలయ పుస్తకాలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, జెహెచ్ఎం అంబటి అంజయ్య, టిఎస్‌యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మురళయ్య,మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి బి.రామ్మోహన్, దేశపాక కృష్ణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్,మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కక్కిరేణి బద్రీనారాయణ, శ్రీలత, ఒరుగంటి శ్రీనివాసులు, కవిత, శ్రీనివాస్‌రెడ్డి, షమీంబేగం, టిఎస్ యుటిఎఫ్ నాయకులు నర్రా సరళ, రాజశేఖర్‌రెడ్డి, ఆంజనేయులు, నాగలక్ష్మి, విజయలక్ష్మి ,శ్రీదేవి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ప్రజావాణీ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

-అన్నిశాఖల అధికారులు హాజరు...ఉమ్మడి మండలంలలో 67 దరఖాస్తులు స్వీకరణ

-ప్రజావాణి ఆన్‌లైన్‌లో దరఖాస్తు నమోదు దరఖాస్తుదారునికి రసీదు పంపిణి

- వచ్చిన ప్రతి దరఖాస్తున్ని తక్షణమే పరిష్కారిస్తాము

-ఎంపిడివో ఎల్.చంద్రమౌళి

పెద్దఅడిశర్లపల్లి,జూన్ 24,(ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కారించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని అన్నిశాఖల అధికారులు సంయుక్తంగా సోమవారం నాడు మండలం కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యలయంలో ఘనంగా ప్రారంభించారు, అనంతరం ప్రజల ను ంచి వచ్చిన వినతులను స్వీకరించి ప్రజావాణి ఆన్‌లైన్‌లో దరఖాస్తును నమోదు చేయడంతో పాటు దరఖాస్తు దారున్నికి రసీదును అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా ఎంపిడివో ఎల్,చంద్రమౌళి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును





తక్షణమే పరిష్కారించేయందుకు కృషి చేస్తామని అన్నారు,మండలంలో ఉన్న అన్నిశాఖల అధికారులు ప్రజావాణి కార్యక్రమన్నికి హాజరు కావడం జరిగింది, ఉమ్మడి పిఏపల్లి మండలంలో మొత్తం 67 దరఖాసు_లు స్వీకరించడం జరిగింది, ప్రభుత్వం ప్రజల కోసం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు,మండల కేంద్రంలో ప్రతి సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు వి,వెంకటేశ్వర్లు, మల్లేశ్వర్‌రావు, పిఏపల్లి తహశీల్దార్ శ్రీనివాస్‌రావు, గుడిపల్లి తహశీల్దార్ నర్సింహ్మారావు,ఎంఈఓ తరిరాములు,ఎఈఓ పాండు,ఎంపివో ఎస్‌పి.వెంకన్న,అన్నిశాఖల అధికారుల తదితరులు పాల్గొన్నారు,

# మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు



-అధికారుల సమీక్ష సమావేశంలో

మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి స్పష్టీకరణ

ప్రభాతవార్త, సూర్యాపేట:

కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీల అభివృద్ధి గాను రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధులు మంజూరు చేయించారు. ఈ మేరకు హైదరాబాద్ సచివాలయంలో సోమవారం ఎంఏ అండ్ యుడి శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ దాన కిషోర్, ఇతర అధికారులతో మంత్రి ఉత్తం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మూడు మున్సిపాలిటీలకు నిధులు మంజూరుకు అధికారులు హామీ ఇచ్చారు. కోదాడ మున్సిపాలిటీలోని పెద్ద చెరువు వద్ద మినీ ట్యాంక్‌బండ్ అభివృద్ధికి ఎనిమిది కోట్ల నిధులు విడుదలైనట్లు ఉత్తం కుమార్ రెడ్డి తెలిపారు. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులను మంత్రి మంజూరు చేయిస్తున్నారు. ఒకవైపు రోడ్ల నిర్మాణానికి, ప్రభుత్వ కార్యాలయాల పక్కా భవనాల నిర్మాణానికి, మున్సిపాలిటీల పరిధిలో అభివృద్ధి పనుల నిమిత్తం కోట్లాది రూపాయలు మంజూరు చేయిస్తూ రెండు నియోజకవర్గాలను రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు మంత్రి కంకణం కట్టుకున్నారు. నిధులు విడుదల చేయించడం పట్ల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమీక్ష సమావేశంలో కోదాడ ఎమ్మెల్యే నల్లమాద పద్మావతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జులై 10న డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌కు ప్రవేశపరీక్షా

ప్రభాతవార్త- బాలసముద్రం:

రెండు సంవత్సరముల డీ.ఈఐ.ఈడీ(డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్), డీ.పీ.ఎస్.ఈ(డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్) కోర్సు 2024-26 కొరకు ఆన్‌లైన్లో ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు కోరబడుచున్నవని దీనికి సంబంధించిన అర్హత పరీక్షలో అభ్యర్థులు 50 శాతం మార్కులు పొంది ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు 45 శాతం మార్కులు పొంది ఉండాలని, 01-09-2024 నాటికి 17 సంవత్సరాలు నిండి ఉండాలి. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది 30-06-2024 అని 10-07-2024 తేదిన పరీక్ష నిర్వహించబడునని మిగిలిన వివరాలకు వెబ్‌సైట్ సందర్శించగలరు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 24 (ప్రభాతవార్త) :



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని రైతులందరికి రెండులక్షల రూపాయల రుణమాఫీచేస్తానని హామీ ఇచ్చిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి యూత్‌కాంగ్రెస్‌నాయకులు, జేఏసీ నాయకులు, కేయూ విద్యార్థి నాయకులు పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చిసంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా యూత్‌కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అలువాల కార్తిక్ మాట్లాడుతూ రుణమాఫీ వలన రాష్ట్రంలోని చిన్న, సన్నకారు రైతులందరికి లబ్ది చేకూరుతుందని, దీనిపట్ల రైతులందరికి కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కాంగ్రెస్‌పార్టీ అంటే మాట నిలబెట్టుకునే పార్టీ అని రుణమాఫీ చేసినందుకు రైతులంతా సంతోషంగా ఉన్నారని తెలియచేశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలియచేశారు. కేయూ విద్యార్థి నాయకులు, యూత్‌కాంగ్రెస్ నాయకులు గంలో సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ డిక్లరేషన్ సభలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సందర్భంగా హరీష్‌రావుని తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాల్సిందిగా డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో డాక్టర్ గజ్జల మల్లేశం, మంద వీరస్వామి, డా.సురాసి కృష్ణ, డా.తీగల ప్రేమ్‌కుమార్, కుమా రస్వామి, బీమ వినయ్‌కుమార్, కూతటి సేవాగ్, పి.అరుణ్‌రెడ్డి, కం దుల శ్రీకాంత్, సురేందర్, వంశీ, శ్యాంకుమార్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షుడిగా నంద రమేష్

పోచమ్మ మైదాన్, జూన్ 24, (ప్రభాతవార్త)



గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ పరిధి లోని 16వ డివి జన్ కీర్తీ నగర్‌లో ప్రముఖ ప్రసిద్ధి గాంచిన అభయాంజనేయ స్వామి దేవాలయంలో కమిటీ ఏర్పాటు చేయగా ఆ కమిటీకి నూతన అధ్య క్షుడిగా నంద రమేష్ ఎన్నిక య్యారు.ఈ సందర్భంగా కీర్తీ నగర్‌లో అభయాంజనేయ స్వామి దేవాలయం నూతన కార్యవర్గ సమావేశం నిర్వ హించగా కాలనీ పెద్దల సమక్షంలో నూతన అధ్యక్షుడిగా నంద రమేష్‌ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ యాంజనే స్వామి ఆశీస్సులతో, అందరి సహకారంతో దేవాలయాన్ని మరిం తగా అభివృద్ధి చేస్తానని, తనపై నమ్మకంతో ఇంత గొప్ప బాధ్యతను అప్పగించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడు రమేష్‌ను పలువురు స్థానిక పెద్దలు, సభ్యులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# కేతేపల్లిలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం



**కేతేపల్లి, జూన్ 24, ప్రభాతవార్త:** గ్రామాలలోని ప్రజల యొక్క అన్ని రకాల సమస్యలను పరిష్కరించేందుకు మండల కేంద్రాలలోని ఎంపిడివో కార్యాలయంలో ప్రయోగాత్మకంగా ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కేతేపల్లి ఎంపిడివో కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజావాణికి హాజరై అధికారుల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమాలలో స్వీకరించిన దరఖాస్తులను వెంట వెంటనే ఆన్‌లైన్ చేయాలని దరఖాస్తుదారులకు వెంటనే రశీదులు అందజేశాయాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. ప్రజలు దరఖాస్తు చేసిన సమస్యలకు సంబంధించి గ్రామస్థాయిలో, మండల స్థాయిలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని, జిల్లా స్థాయి అధికారులకు సంబంధించిన వాటిపై అదికారులకు నివేధికలను అందజేయాలని ఆయన సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తుల వివరాలను సకాలంలో జిల్లా అధికారులకు అందించాలని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో 27 దరఖాస్తులు రాగా వీటిలో 27 రెవిన్యూ విభాగానికి సంబంధించినవి కాగా 2ఎలక్ట్రిసిటి, ట్రాన్స్‌కో1, ఇరిగేషన్ 1 వచ్చాయి. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ప్రత్యేకాధికారి కోటేశ్వరావు, మండల ప్రత్యేక అధికారి డి. నాగేశ్వర్ రావు, ఆర్డీవో రవి, ఎంపిపి, ఎంపిడివో, తహశీల్దార్, ఏఒ, ఏపిఎం, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో పార్లమెంట్ ముట్టడి

అల్లి అంజన్ యాదవ్
ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి



**కేతేపల్లి, జూన్ 24, ప్రభాతవార్త:** నీట్ పరీక్ష రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలని విద్యార్థులకు న్యాయం చేయాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ నుండి ర్యాలీగా పార్లమెంట్ ముట్టడికి బయలుదేరడం జరిగింది. ఈ క్రమంలో పోలీసులకు ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలకు వాగ్వాదం జరిగి లాఠీచార్జ్ చేయడం జరిగింది. వెంటనే కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్ష రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలని, నీట్‌ని రద్దు చేసి జరిగిన లీకేజీలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి, నీట్ పరీక్ష రాసిన 24లక్షల మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కేంద్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మన తెలుగు రాష్ట్రాల నుండి కూడా 60వేలకు పైనే విద్యార్థులు నీట్‌పరీక్ష రాశారు. వారికి అలాగే దేశ వ్యాప్తంగా రాసిన 24లక్షల మంది విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. నీట్ పరీక్ష రద్దు చేసి మళ్ళీ నిర్వహించే వరకు విద్యార్థులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందన్నారు. నల్లగొండ నుండి సాయి, నందు, దీక్షిత్, శివ, నవీన్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ ముట్టడి కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించేందుకే ప్రజావాణి



**చిట్యాల, జూన్ 24, ప్రభాతవార్త:** గ్రామాలలోని ప్రజల యొక్క అన్ని రకాల సమస్యలను పరిష్కరించేందుకు మండల కేంద్రాలలోని ఎంపిడివో కార్యాలయంలో ప్రయోగాత్మకంగా ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు నల్లగొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) పూర్ణచంద్రరావు పేర్కొన్నారు. చిట్యాల ఎంపిడివో కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజావాణికి హాజరై అధికారుల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమాలలో స్వీకరించిన దరఖాస్తులను వెంట వెంటనే ఆన్‌లైన్ చేయాలని దరఖాస్తుదారులకు వెంటనే రశీదులు అందజేశాయాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. ప్రజలు దరఖాస్తు చేసిన సమస్యలకు సంబంధించి గ్రామస్థాయిలో, మండల స్థాయిలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని, జిల్లా స్థాయి అధికారులకు సంబంధించిన వాటిపై అధికారులకు నివేదికలను అందజేయాలని ఆయన సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తుల వివరాలను సకాలంలో జిల్లా అధికారులకు అందించాలని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో 61 దరఖాస్తులు రాగా వీటిలో 28 రెవిన్యూ విభాగానికి సంబంధించినవి కాగా 33 ఆసరా ఫించన్ల కోసం వచ్చాయి. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రావణ్‌కుమార్, ఎంపిడివో జయలక్ష్మి, తహశీల్దార్ కృష్ణ, ఎంపివో సత్యనారాయణ, చిట్యాల మున్సిపల్ కమీషనర్ వీరేందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భూములను సర్వే చేయాలి

**చిట్యాల, జూన్ 24, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని తాళ్ళవెల్లెంల గ్రామంలోని 293 సర్వే నెంబర్‌లోని 160 ఎకరాల ప్రభుత్వ భూమిని గతంలో పేదలకు కేటాయించిన ప్రకారం అట్టి భూమి హద్దులను రెవిన్యూ అధికారులు నిర్ధయించాలని కోరుతూ నల్లగొండ జిల్లా బిజెపి మాజీ అధికార ప్రతినిధి చికిలంమెట్ల అశోక్ సోమవారం చిట్యాల ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ధరఖాస్తు చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. పేదలకు కేటాయించిన భూమిలో పలువురు కేటాయించిన భూమి కంటే అధనంగా కబ్జాలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. రెవిన్యూ అధికారులు వెంటనే సర్వే చేసి పట్టాలను పొందిన మేరకు కొలతలు నిర్వహించి హద్దురాళ్ళు ఏర్పాటు చేసి భూమిని పరిరక్షించాలని ఆయన అధికారులను కోరారు.

## మల్లయ్య స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించిన లూర్థు మారయ్య

**కేతేపల్లి, జూన్ 24, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలంలోని కొండకిందిగూడెం గ్రామంలో సోమవారం గుండాల మల్లయ్య 30వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఐఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో జరపటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి లూర్థు మారయ్య మల్లయ్య స్థూపానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లయ్య తను నమ్మిన ఎర్రజెండాను విడవకుండా చివరి వరకు ఉన్నటువంటి వ్యక్తి తను జీవించి ఉన్న కాలంలో భూస్వాములకు వ్యతిరేకంగా పేద ప్రజల తరపున నిరంతరం పోరాటం చేసినటువంటి గొప్ప వ్యక్తి కొండకిందిగూడెం గ్రామానికి రోడ్డు సమస్య మంచినీటి సమస్య పరిష్కారం కోసం జరిగినపోరాటంలో ముందు నడిచినటువంటి వ్యక్తి సిపిఐఎం పార్టీ ఎర్రజెండా ఆధ్వర్యంలో ఎంతో మంది అమరులు త్యాగాలు చేశారని అమరుల త్యాగాలు మరువలేనివని అమరవీరుల పోరాట స్ఫూర్తితో సిపిఐఎం పార్టీ చేసే ప్రజా ఉద్యమాల్లో యువతి యువకులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కోట లింగయ్య, సిపిఎం పార్టీ మాజీ మండల కార్యదర్శి లకపాక రాజు, మండల నాయకులు అల్లి ప్రభాకర్, పాల్వాయి కేశవులు, వంగూరి వెంకన్న, పెరిక మల్లయ్య, గుండాల మల్లయ్య, కుటుంబ సభ్యులు భార్య పుల్లమ్మ, కుమారులు లింగయ్య, వెంకన్న, శ్రీను, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## నూతన గుడిపల్లి మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని వినతి

**పెద్దఅడిశర్లపల్లి, జూన్ 24, ప్రభాతవార్త:** గుడిపల్లి మండలం ఏర్పడి చాల మాసాలు గడుస్తున్న ప్పటికి నేటి వరకు కూడ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయకపోవడం వలన ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే అన్ని కార్యాలయలను ఏర్పాటు చేయాలని వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా సోమవారం నాడు పిఏపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పలుగు చెరువు ఛైర్మన్ సూరబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శులు భూతం పెద్ద సైదులు, ఎస్.వి.టి, ముదిరాజ్ భూతం సైదులు, తదితరులు పాల్గొన్నారు.



## కెవిపిఎస్ సామాజిక శిక్షణ తరగతులను దిగ్విజయం

**కట్టంగూర్, జూన్ 24, ప్రభాతవార్త:** జూన్ 26, 27తేదీలలో నల్లగొండ పట్టణంలో జరిగే కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వంటేపాక కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు చిలుముల రామస్వామిలు పిలుపు నిచ్చారు. సోమవారం వారు మండలకేంద్రంలో కెవిపిఎస్ ప్రచార కరపత్రికను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి ఎంపిక చేయబడిన కెవిపిఎస్ కార్యకర్తలు రెండు రోజులపాటు విధిగా సామాజిక అంశాలపై శిక్షణ పొందుతారన్నారు. తరిఫీదు పొందుతారు వీరికి ఆతిథ్యం ఇవ్వడంతోపాటు రాబోవు సామాజిక ఉద్యమాలకు తోడ్పాటు అందిస్తారని కెవిపిఎస్ సవినయంగా విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఆదిమల్ల సుధీర్, గడగోజు రవీంద్రచారి, కృష్ణ, దీపక్, లింగయ్య పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన జివిఆర్

**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామానికి చెందిన పార్వంది సంపత్ అనే బిఆర్ఎస్ కార్యకర్త ఇటీవల మరణించగా, సోమవారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు మృతుడు సంపత్ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, శాతరాజు యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షుడు రామంచ ప్రవీణ్, రాజేందర్‌రెడ్డి, కల్వల రవి, శశి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

<u>*మిర్యాలగూడ, జూన్ 24 ప్రభాతవార్త*</u>

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి నూకలసరళహన్మంతరెడ్డి, మండల ప్రత్యేకాధికారి జూలకంటి వెంకట్‌రెడ్డి, ఎంపిడిఓ శేషగిరిశర్మ, తహశీల్దార్ హరిబాబుతో కలిసి మండల స్థాయి అధికారుల బృందంప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల నిర్వహణకు మండలస్థాయి వివిధశాఖల అధికారులతో పాటు పంచాయతీ





కార్యదర్శులతో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారం మండల పరిధిలోని నిబంధన మేరకు పరిష్కరించాలన్నఉన్నతాధికారుల అదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) జె.శ్రీనివాస్ పరిశీలించి దరఖాస్తులస్వీకరణను, దరఖాస్తులకు నెంబర్ ఇవ్వడం అన్లైన్ ప్రక్రియను పరిశీలించారు. ప్రస్తుతం ఇక్కడ అందించిన దరఖాస్తుల కాల వ్యవధిలో పరిష్కార పురోగతి ప్రక్రియను దరఖాస్తుదారులకు తగిన సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా అయన అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుత ప్రజావాణి కార్యక్రమంలో 21రెవిన్యూశాఖపరిధిలో గల ధరణి, వ్యవసాయ భూముల కొలతలు, చెరువుల హద్దుల నిర్ధారణతో పాటు ప్రజాపాలనలో సమర్పించిన దరఖాస్తులలో గృహజ్యోతి, మహాలక్ష్మి,రాయితీ గ్యాస్ తదితర సమస్యలకు సంబంధించిన 32 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. విద్యుత్‌శాఖకు సంబంధించిన విద్యుత్ నియంత్రికల అధిక సామర్థ్యం,వేలాడుతున్న లూజువైర్‌లను సరిచేయడంతో పాటు మత్స్య శాఖకు సంబంధించిన ఒక దరఖాస్తు కలిపి 56 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వీరారెడ్డి, ఇంచార్జి డిఇ చిల్లంచర్ల అదినారాయణ, ఎపిఎం కృష్ణమూర్తి, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

# గిరిజన మహిళపై లైంగిక దాడి ఇరువురిపై కేసు నమోదు

## -వివరాలు వెల్లడించిన డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

<u>*మిర్యాలగూడ, జూన్ 24 ప్రభాతవార్త*</u>

గిరిజన మహిళపై లైంగిక దాడి చేసి బెదిరింపులకు పాల్పడిన ఓ యువకునిపై సోమవారం టూటౌన్ పోలీసులు కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించారు. మిర్యాలగూడ డిఎస్‌పి కార్యాలయంలో డిఎస్‌పి రాజశేఖర్‌రాజు వివరాలను వెల్లడించారు. మిర్యాలగూడ పట్టణంలోని అశోక్‌నగర్‌లో తల్లం శివప్రసాద్ నివాసం ఉంటున్నట్లు తెలిపారు. సివిల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు. కాగా సదరు తల్లం శివప్రసాద్ అనే యువకుడు తనను బెదిరించి లైంగిక దాడికి పాల్పడి అ విషయాన్నిఅధారాలతో సహా తన భర్తకు, ఇతరులకు చెబుతానని పలుమార్లు అత్యాచారం చేసినట్లు బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదుమేరకు దర్యాప్తు చేపట్టి శివ ప్రసాద్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. కులం పేరితో దూషణ:..దాడివేధింపుల కేసుకు ముందు మిర్యాలగూడ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో పెద్ద సమక్షంలో చర్చిస్తుండగా మిర్యాలగూడ పట్టణానికిచెందిన సరికొండ రుషికేశ్వర్‌రాజు, తల్లం శివప్రసాద్‌లు తనను



కులం పేరుతో దూషించి దాడి చేశారని భాధిత గిరిజన మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు టూటౌన్ సిఐ నాగార్జున తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినికి 4వ ర్యాంక్

## సప్లిమెంటరీ ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు

<u>*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 24 ప్రభాతవార్త*</u>

హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సోమవారం విడుదలైన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో మంచి ఇంప్రూవ్‌మెంట్ సాధించి రాష్ట్రస్థాయి ర్యాంక్‌లు సాధించారు. కళాశాలలో ఎంపిసి మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని రేఖా ఇందు 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించిందని ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ విడిఎస్.ప్రసాద్ తెలిపారు. అలాగే కళాశాలలో ఎంపిసి చదువుతున్న మరో విద్యార్థిని తోట సంజన 470 మార్కులకు గాను 446 మార్కులు సాధించిందని తెలిపారు. హెచ్ఈసి విభాగంలో జి.సృజన 500లకు 439 మార్కులు, ఒకేషనల్ కోర్సు ఓఏలో పిల్లుట్ల వెంకటేష్ 500లకు 458 మార్కులు సాధించాడని ఆయన తెలిపారు. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు రాష్ట్రంలోని కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా ఫలితాలు సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూఈ ఫలితాలు రావడానికి కృషి చేసిన అధ్యాపకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తల్లిదండ్రులు ప్రైవేట్, కార్పోరేట్ కళాశాలల మాయలో పడి మోసపోవద్దని ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఆయన తెలిపారు.












# రక్తదానం ప్రాణదానంతో సమానం

## డాక్టర్ అంజద్

<u>*మిర్యాలగూడ, జూన్ 24 ప్రభాతవార్త*</u>



క్షతగాత్రులకు వివిధ సందర్భాల్లో అపదలో ఉన్న వారిని కాపాడేందుకు రక్తదాతలు అందించిన రక్తదానం ప్రాణదానంతో సమానమని మిర్యాలగూడ ప్రాంతీయవైద్యశాల డాక్టర్ అంజద్ అన్నారు. ప్రగతి ఫౌండేషన్ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా స్థానిక ప్రాంతీయ ప్రభుత్వ వైద్యశాలలో ఫౌండర్ జి.పవన్‌కుమార్ అధ్వర్యంలోరక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పురం జానయ్య, నిర్వహకులు ఉపేందర్, అరవింద్, సైదులు, రాంబాబు, యశ్వంత్, రంజిత్, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు తాత్కాలిక విద్యుత్ అంతరాయం

## ఎఇ వెంకటేశ్వర్లు

<u>*మిర్యాలగూడ, జూన్ 24 ప్రభాతవార్త*</u>

మిర్యాలగూడ రెండవ పట్టణ పరిధిలోని ఎఫ్‌సిఐ సబ్‌స్టేషన్ పరిధిలో 11కెవి లైన్ రెండో ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా చేసే ప్రాంతాలకు ఉదయం 7గంటల నుండి10గంటల వరకు విద్యుత్ తీగలకు అడ్డు వచ్చే చెట్ల తొలగింపు, విద్యుత్‌మరమ్మతుల దృష్ట్యా తాత్కాలికంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందనిఎఈ ఎస్.వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం అయన స్థానికంగా మాట్లాడుతూ ఈ విద్యుత్ ఉపకేంద్రం పీడర్ నుండి విద్యుత్ సరఫరా మోడి వెంచర్ పరిధిలోనిగృహ, వాణిజ్య, పరిశ్రమల వినియోగదారులకు అసౌకర్యం కలుగుతున్నందున వారందరూ తమకు సహకరించాలన్నారు.

# అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

## - జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రంలో కోరిన ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు

<u>*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 24 ప్రభాతవార్త*</u>

హుజూర్‌నగర్ పట్టణంలో ఉన్న ప్రైవేట్ టీచర్లకు పణిగిరి గట్టు వద్ద నిర్మిస్తున్న సింగిల్ బెడ్ రూం ఇండ్లతోపాటు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టె నాగరాజు యాదవ్ అన్నారు. సోమవారం ఇండ్లు, ఇండ్ల స్థలాలు కోరుతూ సూర్యాపేటలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చి అనంతరం మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్లు చాలీ చాలని వేతనాలతో జీవితాలు గడుపుతున్నారని సొంత ఇల్లు కట్టుకొనే స్థోమత లేదని అన్నారు. గతంలో ఎంపిగా ఉన్న ప్రస్తుత మంత్రివర్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేసి ప్రైవేట్ టీచర్ల ఇండ్ల సమస్య పరిష్క రించాలని కోరారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మన్నెం నాగరాజు, ప్రైవేట్ టీచర్లు విజయ్‌కుమార్, సిహెచ్.శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.






# అక్రమ భూ కబ్జా కోరుల నుండి విముక్తి చేయాలని

## మర్రిగూడ తహసీల్దార్‌కు బాధితుడి ఫిర్యాదు

మర్రిగూడ,24జూన్,(ప్రభాతవార్త): భూమి కొనుగోలు చేసిన అనంతరం కుటుంబ పరిస్థితుల కారణంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అలస్యమైనందున అక్రమ భూ కబ్జా చేసినవారిపై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని మర్రిగూడ తహసీల్దార్ బి.శ్రీనివాస్‌కు కుదాభక్షపల్లి గ్రామానికి చెందిన బోనగిరి కృష్ణయ్య వారసుడు వెంకటేష్ సోమవారం వినతి పత్రం అందజేశారు. 2001 సంవత్సరం లో ఆ గ్రామంలో సర్వే నెంబర్ 141లో 2 ఎకరాల భూమిని సదరు తాందారుపల్లి సత్తమ్మ భర్త లక్ష్మయ్య వద్ద కొనుగోలు చేసిన దాఖలాలు ఉన్నాయని వినతి పత్రంలో బాధితుడు పేర్కొన్నారు.కాగా రిజిస్ట్రేషన్ కోసం పలు దఫాలుగా తాను పిలిచినప్పటికీ జాప్యం చేస్తూ చివరకు భూమిపై అక్రమ కబ్జాకు పాల్పడుతూ ఇతరులకు అమ్మకానికి పాల్పడుతున్నారని బాధితుడు తెలిపారు.తన వద్ద అమ్ముకందారుడి నుండి గ్రామస్తుల,పెద్దల సహకారంతో కొనుగోలు పత్రాలను కోర్టు ద్వారా సమర్పించి ఇంజెక్షన్ ఆర్డర్‌ను పొందినట్లు ఫిర్యాదుదారుడు వినతిలో పేర్కొన్నారు. తక్షణం గ్రామంలో విచారణ జరిపి చట్టపరంగా అమ్ముకందారు నుండి కొనుగోలు చేసిన భూమిని రిజిస్ట్రేషన్ చేయించడానికి తగిన చర్యలు



తీసుకోవాలని,అదేవిధంగా భూమిపై అక్రమ కబ్జా చేయకుండా రెవెన్యూ అధికారులకు గాని,తనకు అనగా కొనుగోలు దారులకు తెలియకుండా అమ్మకం జరిపినవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకునేందుకు కోర్టు నుండి ఆదేశాల పత్రాన్ని జారీ చేసినట్లు కూడా మర్రిగూడ తహసీల్దార్‌కు బాధితుడు విన్నవించారు.

# నీట్ పరీక్షను రద్దు చేసి మరల నిర్వహించాలి



..నేనావత్ కుమార్ నాయక్

చింతపల్లి,24జూన్,(ప్రభాతవార్త): ఇటీవల విడుదలైన నీట్ ఫలితాలోల అవకతవకలు జరిగిన కారణంగా అనేకమంది విద్యార్థులు ఆంధోళన ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షను రద్దు చేసి మరల నిర్వహించాలేని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ వెంకట్‌బాల్మూర్ పిలుపు మేరకు దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ సూచన మేరకు ఎన్ఎస్‌యుఐ చింతపల్లి మండల అధ్యక్షులు రాజేష్ ఆధ్వర్యంలో సోమవారం చింతపల్లి కేంద్రంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమానికి నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ఎస్‌యు నియోజక వర్గం అధ్యక్షుడు నేనావత్ కుమార్ నాయక్ హాజరై మోడి ప్రభుత్వ ,ఎన్‌టిఏ సంస్థ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వానికి పార్టీల పొత్తులపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్తుపై లేదని ,జరిగిన ఆత్మహత్యలకు ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వం ,నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ లే కారణమన్నారు. విద్యార్థులకు సరైన న్యాయం చేయక పోతే ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని వారు హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నల్లగొండ జిల్లా ప్రధాన కార్య దర్శి కార్తీక్ పామర్, పవన్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గోవిందు రవి కుమార్, కొండల్, కోటేష్, జావీద్, నల్ల సతీష్, వంశిగౌడ్, బన్ని ,సాయి, శివ, సాత్విక్,ఆస్లాం, గౌస్, అష్షు,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పట్టణశాఖ ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతిపత్రం

చండూరు,24జూన్,(ప్రభాతవార్త):



బిజెపి పట్టణశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్,ప్రజావాణి అధికారులకు చండూరు పట్టణంలో గత మూడు నెలల క్రిందట ఆగిపోయిన రోడ్డు వెడల్పు పనులు మొదలు పెట్టాలని, డ్రైనేజి సమస్యలు పూర్తి చేయాలని, పట్టణంలో ఉన్న కుక్కల బెడద తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతూ చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తక్షణమే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇచ్చిన సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం,రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ బోడ ఆంజనేయులు గౌడ్,భూతరాజు శ్రీహరి, దూస గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ భూగెట్టు తగాదాలకు పరిష్కారం చూపాలి

..కాసాల

చండూరు రూరల్,24జూన్,(ప్రభాతవార్త): ప్రతి పల్లెలో వ్యవసాయ భూగెట్టు తగాదాలు రోజురోజుకూ అధికమవుతున్నాయని,ఇట్టి సమస్య పరిష్కారానికి ప్రభుత్వ యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు , బిజెపి కిసాన్ మోర్చా నల్లగొండ జిల్లా అధ్యక్షులు కాసాల వెంకట్‌రెడ్డి కోరారు. సోమవారం చండూరులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఆయన స్థానిక ఎంపిడివోకు ఈ మేరకు వినతి పత్రం అందించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి రైతు



వ్యవసాయ భూ విస్తీర్ణం ప్రకారం రైతుయొక్క భూమిని ప్రభుత్వం కొలతలు వేయించి హద్దురాళ్లు నాటించాలని ,అదేవిదంగా భూమిని నలుదిక్కులా మీటర్లలో మ్యాపును వేసి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.బాధిత రైతులకు అండా ఉండి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా కాసాల తెలిపారు.

# ప్రజావాణి కార్యక్రమం

..నాలుగు ధరఖాస్తులను స్వీకరించిన అధికారులు

మర్రిగూడ,24జూన్,(ప్రభాతవార్త):



మర్రిగూడ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.అందులోభాగంగా రెవెన్యూ డిపార్ట్‌మెంట్ రెండు విద్యుత్, ఖుదాభక్షపల్లి ఒకటి ధరఖాస్తులను సంబందిత అధికారులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.శ్రీనివాస్, ఎంపిడివో జిసి మున్నయ్య,సూపరిండెంట్ యాకోబు, ఎంపివో రవి కుమార్, ఆయా శాఖల సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

# కెవిపిఎస్ జిల్లా శిక్షణ తరగతుల కరపత్రం ఆవిష్కరణ

-జిల్లా ఉపాధ్యాక్షుడు పెరిక విజయకుమార్

**పెద్దఅడిశర్లపల్లి,జూన్ 24,ప్రభాతవార్త:** ఈ నెల 26,27 తేదిలో నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవనం వద్ద జరుగు శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సోమవారం నాడు మండలంలో అంగడిపేట వద్ద కరపత్రాని జిల్లా ఉపాధ్యాక్షులు పెరిక విజయ కుమార్ ఆవిష్క రించారు, ఈ



సందర్భంగా ఆయన మాట్లాడతూ మండలంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్ని శిక్షణ తరగతులను విజయవంతం చేయాని ఆయన పిలుపు నిచ్చారు,ఈ కార్యక్రమంలో మద్దిమడుగు నెల్సన్,గండు సైదులు,గండు వెంకటయ్య, కుర్ర లక్ష్మయ్య, గండ కల్యాణి, అనిత, అభిలాష, ఎర్ర అంజి తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ డ్యామ్ ఎస్పీఎఫ్ ఇన్‌చార్జిగా ఎస్ఐ విజయ్‌కుమార్

నాగార్జునసాగర్, జూన్ 24, (ప్రభాతవార్త): నాగార్జునసాగర్ డ్యామ్ ఎస్పీఎఫ్ ఇన్‌చార్జిగా ఎస్ఐ విజయ్‌కుమార్ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సాగర్ డ్యామ్ భద్రతా విభాగంలో ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న భాస్కర్‌రెడ్డి సోమవారం తెలంగాణ అసెంబ్లీకి బదిలీ అయ్యారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ ఎస్పీఎఫ్‌లో ఎస్ఐగా విజయ్‌కుమార్ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ బదిలీలో



భాగంగా నాగార్జునసాగర్ డ్యాం సీఐగా భాస్కర్‌రెడ్డి అసెంబ్లీకి వెళ్లారు. ప్రస్తుతం డ్యామ్ ఎస్పీఎఫ్ కొత్త అర్‌ఐను నియమించే వరకు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# డిండిలో ప్రారంభమైన ప్రజావాణి

**డిండి, జూన్ 24,ప్రభాతవార్త** మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం సజావుగా సాగింది. ఈ సందర్భంగా వివిధ రకాల సమస్యలపై పలువురు దరఖాస్తులను అందజేయడం జరిగింది. ఎక్కువ మొత్తంలో



ప్రజాపాలన కింద చేపట్టినటువంటి దరఖాస్తుల్లో జీరో కరెంట్ బిల్లు, గ్యాస్ సబ్సిడీ అమలు కాలేదని పలు బాధితులు ప్రజాపాలనలో దరఖాస్తులు అందజేశారు.కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి.ఎంపీడీవో డానియల్. తాసిల్దార్ తిరుపతయ్య. ఏ ఈ విజయ ప్రకాష్.మండల వైద్యాధికారి శైలిమ పంచాయతీ కార్యదర్శులు పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతంగ సమస్యలను పరిష్కారం కోసం ఉద్యమించాలి

## -రైతు కూలీ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గడ్డం మంకయ్య

ఆలేరు (ప్రభాతవార్త):




రైతంగ సమస్యలను పరిష్కారం కోసం ఉద్యమించాలి అని రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి 6వ మహాసభకు స్థానిక టీఎన్జీ భవన్‌లో నిర్వహించారు. మహాసభ ప్రారంభానికి ముందు తెలంగాణ రైతు కూలీ సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహాసభ సమావేశంకు ముఖ్యఅతిధిగా ఏఐకెకేఎస్ జాతీయ నాయకులు ప్రసాద్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాలకులు రైతు-కూలీ శ్రమనువీడి చేస్తున్న మిన్, పాలకులు ఎవరైనా వారి విధానాలు ఒక్కడే రని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను దేశ వ్యాప్తఆ మహత్తర పోరాటాలు నిర్వహించి వెనకకు తిమకునేలా చేయగలిగారి అన్నారు. ఏ క్యారేట్, ప్రవేట్ శతాంతి నా తము తాయరు చేసిన వస్తువును తమకు ఇష్టమైన రేటకు ముకుంటనానాన్నాదాన, కేవలం రైతు మాత్రం తను పండించిన పంటకు ధరను నిర్ణయించుకునే స్థిత మాత్రం లేదన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను పాలకులు అమ్మే రీతిలో లేరన్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాక రైతు తెచ్చిన అప్పుకు వడ్డీ కూడా చెల్లించలేని దుస్థితిలో వడ్డీ వ్యాపారులు ఒత్తిడి వేధింపులు తట్టుకోలేక రైతులు తీవ్ర మానసిక వేదనకు గురై దిక్కుతోచక ఆత్మహత్యలు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు బల్బురు కిరణ్, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పగిడి, జిల్లా కార్యదర్శి కొమరిల్ల బాబు, కన్వీనర్ కస్తూరి సావిత్రి, జిల్లా సభ్యులు కత్తి మహేందర్, నమిలి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్లకు మరమ్మత్తులు చేసి లబ్ధిదారులకు ఇవ్వాలి

## -అఖిల పక్షం ఆధ్వర్యంలో ర్యాలీ, తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):



బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుపేదలకు, కేటాయించిన డబల్ బెడ్ రూం ఇండ్లల్లో అన్ని వసతులు కల్పించి ప్రజలకు ఇవ్వాలని సోమవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి, హైదరాబాద్ చౌరస్తా నుండి ర్యాలీగా, బయలు దేరి స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం తహసిల్దార్, జిల్లా కలెక్టర్‌కు వినతి పరతం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్, తహసిల్దార్‌లు నెల రోజుల్లో లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి, కిరణ్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరు పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించి పట్టాలు ఇవ్వడం జరిగిందని, అప్పటికే ఎన్నికల కోడ్ రావడంతో చిన్న చిన్న పనులు చేయాలకపోయమని అన్నారు. దాదాపు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు గడుస్తున్న ఇప్పుడున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి డబుల్ బెడ్ రూం బాధితులను ఏనాడు పట్టించుకోకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. నెల రోజుల్లో ఇవ్వకుంటే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు బీజేపీ భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, బట్టు రాం చంద్రయ్య, ఏషాల అశోక్, బలరాం, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ నాయకులు రహీం, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నర్సింహా, పెంట నితీష్, నాగారం సూరజ్, సైదులు, సుభాష్, డబుల్ బెడ్ రూమ్ తదితరులు పాల్గొన్నారు.

# దండోరా రజతోత్సవాలను జయప్రదం చేయండి

గుండాల (ప్రభాతవార్త):



మండల కేంద్రంలో జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ కరపత్రాన్ని గుండాల మండల కన్వీనర్ బందెల ప్రమోద్ అధ్యక్షతన ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మార్పీఎస్ ఆలేరు నియోజకవర్గ ఇంఛార్జి క్యాసగల్ల రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ.. 1994 జూలై 7న ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో ఏర్పాటు చేయబడ్డ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఏబీసీడీ, జాతి హక్కులు, మేమెంతో మాకు అంత వాటా 59 కులాలకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల సమాన పంపిణీకై సాగిన ఉద్యమం ఏబిసిడిలుగా విభజించాలనే ప్రధాన అంశంతో మొదలైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 సంవత్సరాలుగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆధ్వర్యంలో జూలై 7న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగే రజతోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా నుండి మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన పిలుపున్నారు. ఈ కార్యక్రమంలో నత్తి యాదగిరి, అన్నపర్తి అంజయ్య, చింటూ, ప్రవీణ్, భాను, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు మృతి

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

మండల పరిధిలోని చీమలకొండూరు గ్రామానికి చెందిన పల్లెర్ల మహేశ్(23) గత కొంతకాలంగా కడుపునొప్పి, కుటుంబ కలహాలతో బాధపడుతూ, ఆ బాధను తట్టుకోలేక పురుగుల మందు కలుపుకొని తాగి తండ్రికి ఫోన్ చేసి చెప్పగా, సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తుల సహాయంతో 108లో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరణించాడని, తండ్రి ఫిర్యాదు మేరకు భువనగిరి రూరల్ పోలీస్ కేసు నమోదు చేసుకొని సోమవారం పోస్ట్ మార్టం నిర్వహించి, మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు రూరల్ ఎస్ఐ తెలిపారు.

## మేడికుంటపల్లి మదర్ డైయిరీ చైర్మన్‌గా పన్నాల విఠల్ రెడ్డి

మోటకొండూర్ (ప్రభాతవార్త):

మోటకొండూరు మండల పరిధిలోని మేడికుంటపల్లి గ్రామంలో మదర్ డైయిరీ చైర్మన్‌గా పన్నాల విఠల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి భాస్కరుని రఘునాధరాజు సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొత్తపేట చిన్న చంద్రయ్య, పెద్ద చంద్రయ్య, జక్క రాంరెడ్డి, పన్నాల ప్రభాకర్ రెడ్డి, పన్నాల శంకర్ రెడ్డి, నాగిరెడ్డి, పులుగం పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

## -కలెక్టరేట్ ముందు ధర్నా

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):




మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంవత్సర కాలంగా కోడిగుడ్ల బిల్లును చెల్లించడం లేదని, నెలల తరబడి ఇతర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల గౌరవ వేతనం ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, తక్షణమే ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య, జిల్లా నాయకులు చెర్కు వసంత, మెక్కల వరమ్మ, కొంత భూలక్ష్మి, జె.రమ, లక్ష్మీ, లలిత, కృష్ణ, సుభద్ర, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్‌గా యమగాని మైసయ్య

గుండాల (ప్రభాతవార్త):



మండలంలోని సుద్దాల గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘానికి సోమవారం జరిగిన ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన యమగాని మైసయ్యను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు నూతన డైరెక్టర్లుగా మిరియాల మంజుల, యమగాని పెద్ద యాదయ్య, మొత్తం పదిమంది డైరెక్టర్లులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి, బిక్షం, కాసం నాగేష్, కుమార్, యాదయ్య, మల్లయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన ఎమ్మెల్యే కుంభం

## -నిధులు మంజూరు చేయాలని వినతి

భువనగిరి రూరల్ (ప్రభాతవార్త):



రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సోమవారం భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి కలిసి భువనగిరి నియోజకవర్గంలోని సింగన్నగూడెం, హుస్నేనాబాద్, కొండమడుగు, బీబీనగర్, రేవణపల్లి, జిబ్లాక్ పల్లిలో అసంపూర్తిగా ఉన్న 641 డబుల్ బెడ్రూం ఇండ్లకు పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయుటకు 4.62 కోట్ల నిధులను మంజూరు చేయాలని సోమవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరడంతో మంత్రి సానుకూలంగా స్పందించారని ప్రకటన ద్వారా తెలిపారు.

# పదవులు శాశ్వతం కాదు ప్రజల మనస్సులో స్థానం శాశ్వతం

### ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్

*గరిడేపల్లి,జూన్ 24 ప్రభాతవార్త*



రాజకీయ నాయకులకు, ప్రజాప్రతినిధులకు పదవులు శాశ్వతం కాదని.... ప్రజల మనస్సులో పదిలంగా ఏర్పాటు చేసుకున్న స్థానమే శాశ్వతంగా నిలుస్తుందని ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జూలై మొదటివారంలో ఎంపిపి పదవికాలం ముగుస్తుండటంతో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశం అనంతరం ఎంపిపి వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపిటిసిలు, మాజి సర్పంచులు, వివిధ శాఖల అధికారులు శాలువలు,పూలమాలలతో ఎంపిపి,వైస్ ఎంపిపి దంపతులను ఘనంగా సన్మానించారు. పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతు ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ 5సంవత్సరాల పాటు పార్టీలకతీతంగా అటు అధికారులను, ఇటు ప్రజాప్రతినిధులను సమన్వయపరిచి మండల అభివృద్ధిలో భాగస్వామ్యులుగా నిలిపారని కొనియాడారు. అనంతరం ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతు పదువులు రాజకీయ నాయకులకు వచ్చిపోతుంటాయని, ప్రజలు ఆశిర్వదించి వారి సహకారంతో ప్రజాప్రతినిధులుగా ప్రజలకు సేవ చేసే అవకాశం రావటం అదృష్టమన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో అందరి సహకారంతో చేపట్టిన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలలో ఎంపిపిగా భాగస్వామ్యులు కావటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మనం చేసే మంచి పనుల ద్వారానే ప్రజలు ప్రజాప్రతినిధులను గుర్తిస్తారని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన అనేక పనులను తాను వీలైనంతవరకు చేశానని, అయినా ఇంకా అనేక అభివృద్ధి పనులు చేపట్టాల్సి వుందని తెలిపారు. పదవికాలం పూర్తియినప్పటికి మంత్రి ఉత్తమ్ సహకారంతో మిగిలిన పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.తన పదవికాలంలో సహకరించిన అధికారులకు, ఎంపిటిసిలు,సర్పంచులు, కార్యాలయం సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మొదట సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. 5సంవత్సరాల కాలంలో జరిగిన విషయాలు, అనుభవాలని పంచుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పరం ధన్యవాదాలు తెలుపుకున్నారు.అనంతరం ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపిపి గుత్తికొండ ప్రమీలవెంకటరమణారెడ్డి దంపతులను,అన్ని గ్రామాల ఎంపిటిసిలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిడివో వనజ, తహసిల్దార్ కవితారెడ్డి, వివిద శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ 2 లక్షలు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం

### ఎమ్మెల్యే మందుల సామేల్ ఆధ్వర్యంలో సిఎం రేవంతరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చేవిదంగా కృషి చేస్తా

*నూతనకల్,24జూన్,ప్రభాతవార్త:*



రైతులకు 2లక్షల రుణమాఫిని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ ఆధ్వర్యంలో సోమవారం సిఎం ంవంతరెడ్డి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని ,ఆ దిశగానే ఏక కాలంలో 2లక్షల రుణమాఫిని ప్రకటించిందన్నారు.నియోజకవర్గంలో 35 వందల ఇందిరమ్మ ఇండ్లు రానున్నట్లు ,ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చే విదంగా కృషి చేస్తానన్నారు.మండల కేంద్రంనుండి చిల్పకుంట్ల మీదుగా తిమ్మాపురం గ్రామం వరకు డబల్‌రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామని , మండల కేంద్రంనుండి అలుగునూరు గ్రామానికి రోడ్డు నిర్మాణం పనులు చేయించే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. మండల పరిధిలోని మాచనపల్లి గ్రామానికి ఎస్సారెస్పీ కాలువ ద్వారా వచ్చే నీరు అందడంలేదని రైతులు తెలియజేయడంతో కాలువను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి నీరు రాకపోవడానికి గల కారణాలను తెలుసుకుని రైతులకు నీరు అందేవిదంగా కృషి చేస్తానని తెలిపారు.రాష్ట్రంలో కనుమరుగవుతున్న పార్టీలలో బిఆర్‌ఎస్ పార్టీ త్వరలో చేరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జడ్పీటిసి కందాల దామోదర్‌రఎడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ, స్థానిక ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి,మాజి సర్పంచ్ తీగల కరుణశ్రీ, మద్దిరాల మండల పార్టీ అధ్యక్షుడు అవిలమల్లు యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్‌యాదవ్, నాయకులు లింగాల రామచంద్రయ్య,జటంగి గణేష్ యాదవ్,జహంగీర్,యూత్ నాయకులు,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# 2018కి ముందు తీసుకున్న పంట రుణాలు కూడా మాఫీ చేయాలి

*తుంగతుర్తి, జూన్ 23 ప్రభాతవార్త:*



2018కి ముందు తీసుకున్న పంట రుణాలను కూడా మాఫీ చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణ మాఫీపై ఆంక్షలు విధిస్తూ 2018 డిసెంబర్ 12 తరువాత తీసు కున్న పంట రుణాలు మా త్రమే మాఫీ చేస్తానని అ నడం అన్యాయమన్నారు. అం తకు ముందు తీసుకున్న రైతు రుణాలను కూడా మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని మల్లెపాక సాయిబాబా ప్రభుత్వాన్ని కోరారు. తేదీలతో సంబంధ లేకుండా రైతు రుణాలన్నీ మాఫీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాజుల మహేందర్, ఉప్పుల లింగయ్య, పూసపల్లి శ్రీనివాస్, కత్తుల నరేష్, నారాయణదాసు, నాగరాజు, పోడేటి సాయికృష్ణ, బొంకూరి నవీన్, చింతకుంట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, బిసీలకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతి

*నేరేడుచర్ల జూన్ 24 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలోని ఎస్సీ, బిసిలకు రానున్న స్తానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ ప్రకారం అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందన్‌లాల్ పవార్‌కు సోమవారం పెంచికల్‌దిన్న ఎస్‌సీ సెల్ గ్రామశాఖ అధ్యక్షులు పుట్కూరి భార్గవ్ సైదులు, సిరికొండ రామకృష్ణలు వినతిపత్రం అందజేశారు.పెంచికల్‌దిన్న గ్రామంలో ఇప్పటి వరకు 11 మంది సర్పంచ్‌ల పాలన కొనసాగించగా వారిలో 8 మంది జనరల్, జనరల్ మహిళ, జనరల్ ఒసి కేటగిరిలకు చెంది న వారే ఉన్నారని, మరో రెండుసార్లు ఎస్సీ, ఒకసారి బిసి సామాజిక వర్గానికి అవకాశం వచ్చిందని, రానున్న ఎన్నికల్లో ఎస్సీ, బిసిలకు న్యాయం చేసే విధంగారిజర్వేషన్ కల్పించాలని కలెక్టర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు.

## నేడు మహాజన సభ

*ఆలేరు ప్రభాతవార్త:*

ఆలేరు వ్యవసాయ సహకార సంఘంలో నేడు జరిగే మహాజన సభకు సింగిల్ వైస్ చైర్మన్, సింగిల్ విండో డైరెక్టర్లు, సహకార సంఘం సభ్యులు, రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మొగులగాని మల్లేష్ ఓ ప్రకటనలో తెలిపారు.

## సూర్యాపేట వార్త

# నోటు పుస్తకాల పంపిణీ

*పెద్దవూర, జూన్ 24 ప్రభాతవార్త:*




మండలంలోని పర్వేదుల గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాలలో సోమవారం దండ దామోదర్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు దండ వీరారెడ్డి గారి సూచన మేరకు వారి సోదరుడు మాజీ సర్పంచ్ దండ మనోహర్‌రెడ్డి రూ.20వేలు విలువ గల నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నోటు పుస్తకాల పంపిణీ

*మద్దిరాల, జూన్ 24 ప్రభాతవార్త:*

మండలంలోని జి.కొత్తపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన న్నయాదవ్‌ల సహకారంతో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షుడు పులిగిల్ల లింగయ్య యాదవ్ నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు సతీష్, అన్వేష్, మహేందర్, మదు, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటాం



*మద్దిరాల, జూన్ 24 ప్రభాతవార్త:*

ప్రతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అండగా ఉంటానని తుంగతుర్తి ఎమ్మెలే ్య మందుల సామేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన మండల కా ంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ఎల్లు అశోక్ రెడ్డి నాయనమ్మ నరసమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన పెద్దూరి అశోక్ ఇటీవలే మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మండల అధ్యక్షడు ముక్కాల అవిలమల్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త క్రిష్టమూర్తి, వళ్లపు రమేష్,పాక అమృతమల్లు, డాక్టర్ శ్రీను, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో సాంప్రదాయంగా లక్ష లక్ష్మీ గణపతి హోమం

### -బ్రహ్మశ్రీ తీగుళ్ల శ్రీనివాస శర్మచే నిర్వహణ
### -నేడు మహా పూర్ణాహుతిలో ముగియనున్న పాంచ్చాహ్నిక హోమం



*రాజాపేట ప్రభాతవార్త:*

అత్యంత మహిమగల శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో లక్షల లక్ష్మీ గణపతి భవనం నాల్గవ రోజు సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది. లక్ష్మీ గణపతి ఉపాసకులు బ్రహ్మశ్రీ త్రిగుళ్ళ శ్రీనివాస శర్మచే రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నాలుగోరోజు సోమవారం పాంచాహ్నిక దీక్షతో లక్ష లక్ష్మీ గణపతి హవనము సాంప్రదాయ బద్ధంగా కొనసాగింది. బ్రహ్మాది దేవతలు ఎల్లరు సకల కార్యక్రమముల ప్రారంభమునకు ముందు ఏ దేవుని పూజించి కృతార్థులు కాగలిగినారో అట్టి గజవదనుని అనుగ్రహము వలన మందిరం చేయు సకల కార్యక్రమములు నిర్విఘ్నముగా కొనసాగి ఐశ్వర్య సిద్ధి కలగాలని సకలజనులు సుఖశాంతులతో వర్ధిల్లాలి అనే సత్సంకల్పంతో లోకకళ్యాణార్థం సకల దేవతా నిలయం అయిన రామకృష్ణ సాయి మందిరంలో పాంచాహ్నిక దీక్షతో లక్ష లక్ష్మీ గణపతి హవనము జ్యేష్ట మాసంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు, ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ తెలిపారు. జ్యేష్ట శుద్ధ చతుర్ధశి 21వ తేదీ నుండి 25వ తేదీ జేష్ట బహుళ చవితి(సంకష్టహార చతుర్థి) మంగళవారం వరకు ఐదు రోజులపాటు జరగనున్నట్లు వివరించారు. 4వ రోజు సోమవారం ఉదయం 6 గంటలకు గణపతి పూజతో కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. లక్ష్మీ గణపతి మూల మంత్ర హవనములు, స్థాపిత దేవత పూజలు జరిగాయి. సాయంత్రం 6 గంటల నుండి స్వామివారికి పంచామృత అభిషేకం, ప్రదోషకాల పూజ గరిక పూజ ఏకవిశంతి మోదక సమర్పణ మంగళహారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. పూజా కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాసులు అన్నపూర్ణ, బెజుగం నాగభూషణం రితిక, బెజుగం చంద్రశేఖర్ స్వప్న, ఇమ్మడి శ్రీనివాసులు, శ్రీదేవి, బెజుగం లింగమూర్తి లావణ్య, నంగునూరి రాజు రితిక, నంగునూరు సోమయ్య ప్రణవి, బెజుగం శ్రీనివాసులు రాజేశ్వరి, బిరు మురళి అమృత, బిర్రు పాండు వాని, జమలాపురం అశోక్, శ్రీనివాసులు స్వరూప, ఆలయ ట్రస్ట్ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ గుప్తా ఆధ్వరనంయలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు తెలిపారు. ముగింపు రోజు మంగళవారం సంకటహర చతుర్థి సందర్భంగా హోమము, మహా పూర్ణాహుతి, కలశ ఉద్వాసన పల్లకి సేవ అన్నదానం తీర్థ ప్రసాద వితరణ వేద ఆశీర్వచనం ఉంటుందని చెప్పారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## తెభనికాసం రాష్ట్ర నాయకులు నీలా అర్జున్‌కు పలువురి ఘన నివాళులు


*రాజాపేట ప్రభాతవార్త:*



తెలంగాణ భవన నిర్మాణం కార్మిక సంఘం(ఐఎఫ్‌టియు) రాష్ట్ర నాయకులు నీల అర్జున్ ప్రమాదవశాత్తు మరణించగా సోమవారం మృతికి ఐఎఫ్టఇయు అనుబంధం తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మాదంశెట్టి నాగేశ్వరరావు, జి.అనురాధ సంతాపం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యల కోసం జరిగిన ఆందోళనలు ఉద్యమాలు నీలా అర్జున్ ఎంతో చురుకైన పాత్రను పోషించాడని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం అమలు కోసం కృషి చేస్తూనే యాదాద్రి భువనగిరి జిల్లా ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి బాధ్యతలు నిర్వహించాడని అర్జున్ హమాలి భవన నిర్మాణ, ఆటో, మోటారు, గ్రామ పంచాయతీ, మున్సిపల్ తదితర రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశాడని తెలిపారు. గత రెండు సంవత్సరాల క్రితం తెలంగాణ భవన నిర్మాణం కార్మిక సంఘం(ఐఎఫ్‌టియు) రాష్ట్ర నాయకుడిగా ఎన్నికైన నీలా అర్జున్ జిల్లాలో ఐఎఫ్‌టియు భవన నిర్మాణ కార్మిక సంఘాన్ని బలోపేతం చేయడం కోసం ఎంతో కృషి చేశారని నాగేశ్వరరావు అనురాధలు తెలిపారు. కార్మిక ఉద్యమంలో ముఖ్యంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐఎఫ్‌టియు అభివృద్ధికి తీవ్ర ఆటంకంగా మారిన శక్తుల నుండి ఉద్యమాన్ని రక్షించడంలో ముందున్నాడని తెలిపారు. కామ్రేడ్ నీలా అర్జున్ ఆకస్మిక మరణం వల్ల తెలంగాణ భవన నిర్మాణ కార్మికులకు, ముఖ్యంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐఎఫ్‌టియు పురోగతికి తీవ్ర నష్టకరమని తెలిపారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు కలకోట్ల మల్లేష్



*తుంగతుర్తి, జూన్ 23 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర సాధనకై అలుపెరగని పోరాటం చేసిన ధీరుడు, పేదల పెన్నిది, ఆపద్భాంధవుడు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కలకోట్ల మల్లేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఒకేసారి రూ.2లక్షల రుణమాఫీ ఈ క్యాబినేట్‌తో ఆమోదం తెలపడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు మంత్రి పదవులు రావడం మాజీ మంత్రి దామోదర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో జోరుగా ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఏది ఏమైనా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మనస్ఫూర్తిగా కోరుకుంటూ, తుంగతుర్తి నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృదిద చెందుటకు నాంది పలుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రూ.2లక్షల రుణమాఫీ ప్రకటించడం పట్ల కాంగ్రెస్ యువనాయకుల హర్షం

*తుంగతుర్తి, జూన్ 23 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది కాలం తరువాత ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీకి ఆమోదం చేసిన సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండగడుపుల నవీన్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో సీనియర్ రిపోర్టర్ ఒరుగంటి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొని శాలువాతో ఘనంగా సన్మానించారు. గత ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయకుండా మొండి బకాయిలు కింద వేసి రైతు మరణాలకు కారకులయ్యారని దుయ్యబట్టారు. ధరణి ద్వారా అసలైన రైతులకు కాకుండా భూస్వాములు వేల కోట్లు దండుకున్నారన్నారు. రైతును రాజును చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. రానున్న రోజుల్లో పేద ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇళ్లను ప్రవేశపెట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువనాయకులు బొంకూరి రంజిత్, మరికంటి అశోక్, బొంకూరి శివాజీ, దంతాలల్లి మనోజ్ పాల్గొన్నారు.



## యాద్రాద్రి భువనగిరి




## ఎంఈఎఫ్ యాదాద్రి జిల్లా ఇన్చార్జిగా ఇంజ మహేష్ మాదిగ

*రాజాపేట ప్రభాతవార్త:*



ఎంఈఎఫ్(మాదిగ ఉద్యోగుల సమాఖ్య) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యవర్గ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎంఈఎఫ్, ఇన్చార్జిగా యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ మహేష్ మాదిగని తెలంగాణ రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సమైక్య, రాష్ట్ర అధ్యక్షులు మచ్చ దేవేందర్ ప్రసాద్ మాదిగ ఉద్యోగుల సమైక్య, రాష్ట్ర అధ్యక్షులు మచ్చ దేవేందర్ ప్రసాద్ మాదిగ ప్రకటించారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న, రాష్ట్ర ఎంఈఎఫ్ నాయకులకు గట్టు మల్లయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి, ఎమ్మెస్ఎఫ్ నాయకులకు ఇంజ మహేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మల్ల గూడెం పాల సొసైటీ చైర్మన్‌గా బాలరాజు రెడ్డి


*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం మల్లగూడెం పాల సంఘం ఎన్నికల నిర్వహించగా డైరెక్టర్లుగా జన్నేపల్లి బాలరాజు రెడ్డి, మాలి మాధవరెడ్డి గొడుగు రాజులను ఎన్నుకొని ఆదివారం అధ్యక్షునిగా జన్నపల్లి బాలరాజు రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో మాజీ సర్పంచ్ గొడుగు రాజు మధుసూదన్ రెడ్డి, నీళ్ల కుమార్, శ్రీనివాస్, గొట్టం రవీందర్ రెడ్డి, మోర సత్యనారాయణ, గొడుగు పెద్ద కిష్టయ్య, నీళ్ల జహంగీర్, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

## బడుగు బలహీనుల అండ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో బడుగు బలహీ నవర్గాలకు అండ ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవిని ఇవ్వాలని ఓబీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పుల ఐలయ్య విజ్ఞప్తి చేశారు. బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా యువతం నాయకునిగా ఐలయ్యకు అవకాశం దక్కాలని ఆయన చెప్పారు. ఆలేరు ప్రాంత సమగ్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ సిఎం రేవంత్ రెడ్డి ఐలయ్యకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని, నియోజకవర్గ ప్రజలంతా ఐలన్నను మంత్రి హోదాలో చూడాలని వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారని అన్నారు.

# నేరేడుచర్ల మున్సిపాల్టీలో అసంపూర్తిగా అభివృద్ధి పనులు

## రహదారి విస్తరణ పనులు పూర్తికాక ప్రజల ఇక్కట్లు

## మంత్రి ఉత్తమ్ చొరవ తీసుకొని పూర్తి చేయాలి

నేరేడుచర్ల జూన్ 24 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో కోట్లాది రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులు సంవత్సరాల తరబడి పూర్తికాక అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. గత ప్రభుత్వం నూతనంగా నేరేడుచర్ల మున్సిపాల్టీ ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు మంజూరు చేసినప్పటికీ చేపట్టిన ఒక్క అభివృద్ధి పని కూడా నేటికీ పూర్తికాకపోవడంతో మేజర్ గ్రామ పంచాయితీగా ఉన్న సమయంలో వసతులు కూడా కరువై ప్రజలు ఇబ ్బందులకు గురవుతున్నారు. మున్సిపాల్టీఏర్పాటు తర్వాత పట్టణ స్థాయిలో అభివృద్ధి పనులు జరిగి మెరుగైన వసతులు సమకూరుతాయని భావించిన ప్రజలకు వసతులు సమకూరకపోగా ఉన్న వసతుల్డుకూడా కోలో ్పయి పన్నుల భారం పెరిగిందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి నిధులు రాష్ట్ర ప్రభుత్వ నిధులు, టియుఎస్ఐడిసి తదితరాల నుండి రూ.30 కోట్లు అభివృద్ధి పనులకు మంజూరు చేయగా ఒక్క పని కూడా పూర్తి కాలేదు. అంతేగాకుండా ప్రతే ్యక అభివృద్ధి నిధుల నుంచి రూ.15 కో ట్లు మంజూరు చేసి జాన్‌పహాడ్ రోడ్డు, రామాపురం రోడ్డు, పాత నేరేడుచర్ల రహదారుల విస్తరణ పనులు చేపట్టి కేవలం విస్తరణ పనుల కోసం అవసరమైన మేరకు దుకాణాలను తొలగించి, మురుగు కాలువలు నిర్మించి రహదారికి ఇరువైపులా కంకర వేసి తారురోడ్డు నిర్మించక పోవడంతో దుకాణదారులు, వినియోగదారుల,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విస్తరణ పనులు చేపట్టి సంవత్సరం దాటుతున్నప్పటికీ దుకాణాల ముందు కంకర వేసి ఉండటంతో దుకాణాలలోకి వృద్ధులు, పిల్లలు, మహిళలు రాలేక అసౌకర్యానికి గురవుతున్నారు. దుకాణాలను కూల్చివేసినంత వేగంగా రహదారుల విస్తరణ పనులు చేపట్టకపోవడం పట్ల స్థాని కులు తీవ్ర ఆ గ్రహం వ్యక్తం చేస్తు_న్నారు. వ్యాపార సముదాయాల ముందు ఉన్న కంకరతో ప్రమాదాలు జరుగుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా ఈ రహదారుల్లో విద్యుత్ దీపాలు, డివైడర్, తారురోడ్డు నిరి ్మంచాల్సి ఉంది. పాత



నేరేడుచర్లలో సుమారు రూ.కోటి తో నిర్మించిన వైకుంఠదామం, నేరేడుచర్లలో సుమారు రూ.70 లక్షలతో నిర్మించిన హిందు స్మశానవాటిక పనులు అసంపూర్తిగా ఉండటంతో వినియోగించుకోలేక ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. టియుఎఫ్‌డిసి ని ధుల నుండి మరోక రూప.15 కోట్లు మంజూరు కాగా మిర్యాలగూడ రోడ్డు నుంచి జాన్‌పహాడ్ బైపాస్ రోడ్డు వరకు విద్యుత్ దీపాలు, జాన్‌పహాడ్ రోడ్డు నుంచి కోదాడ బైపాస్ రోడ్డు వరకు విద్యుత్ దీపాలు, మురుగు కాలువ, ప్రాధమిక ఆరోగ్యకేంద్రం, ఎన్‌టిఆర్ కాలనీల రహదారుల నిర్మాణం, ఆర్-3 కాలువ నుండి శిశు మందిర్ రోడ్‌లో కల్వర్టు నిర్మాణం, నేరేడుచర్ల, బట్టువానికుంట డంపింగ్ యార్డుల్లో అభివృద్ధి పనులు, టౌన్‌హాల్‌ల అబివృద్ధి పనులు, శాంతినగర్- కమలానగర్‌లమద్య తారు సిసి రోడ్ల నిర్మాణం నిధులు మంజూరైన అనుమతులు రాకపోవడంతో పనులు ప్రారంబించలేదు. మున్సిపాల్టీకి నూతన పాలకవర్గం ఏర్పాటైన తర్వాత ఈ అభివృద్ధి పనులనీ ్న పూర్తవుతాయని భావించిన ప్రజలకు నిరాశే మిగిలింది. హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవ తీసుకొని చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయించి ప్రజల ఇబ్బందులు తొలగించాలని స్థానికులు కోరుతున్నా రు.

# బియ్యం రేషన్‌కార్డు ఉన్నవారు గృహలక్ష్మి, గృహజ్యోతి దరఖాస్తులు చేసుకోవాలి

మేళ్లచెరువు జూన్ 24 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం బియ ్యం రేషన్ కార్డు ఉన్న అర్హత గల వారి నుంచి గృహలక్ష్మి, గృహజ్యోతి దరఖాస్తులను సోమవారం ప్రజా పాలన కార్యక్రమంలో బియ్యం రేషన్ కార్డు ఉండి అర్హత గల వారి నుంచి గృహలక్ష్మి, గృహజ్యోతి దరఖాస్తులు తీసుకునా ్నరు. ఈ సందర్భంగా ఎంపిపి కొటె ్ట పద్మ సైదేశ్వరరావు, ఎంపిడివో అజ్గర్ అలీ మాట్లాడుతూ కరెంటు ఇంటి బిల్లు జిరో బిల్లు మంజూరు కానివారు, రూ.500 లకు గ్యాస్ అందని వారు వెంటనే మండల పరిషత్ కార్యాలయంలోని ప్రజా పాలన కార్య క్రమంలో దరఖాస్తులు ఇవ్వాలని కోరారు. దరఖాస్తుతో పాటు బియ్య ం రేషన్ కార్డ్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, క రెంట్ బిల్లులు జిరాక్స్, గ్యాస్ క ంపెనీ వారు ఇచ్చిన గ్యాస్ బుక్ జిరాక్స్ జతపరచాలని కోరారు. మండలంలోని 14 గ్రామాల ప్రజలంతా మండల పరిషత్ కార్యా లయంలో గృహలక్ష్మి, గృహజ్యోతి దరఖాస్తులను ఇచ్చి లబ్ది పొందాలని కోరారు. దరఖాస్తులు ఇచ్చిన వారికి ఇంటి కరెంటు బిల్లు జిరో బిల్లు వస్తుందని, రూ.500 లకే గ్యాస్ సరఫరా అవుతుందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలంతా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో జోగి శ్రీనివాసరెడ్డి, రా మకృష ్ణ, రహీమాన్, చక్రవర్తితోపాటు ప్రజా ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# సిమెంట్ పరిశ్రమ కార్మికులకు వేతనాలు పెంచాలి

## జూలకంటి రంగారెడ్డి

మేళ్లచెరువు జూన్ 24 ప్రభాతవార్త



మండలంలోని రామాపురం ప్రియా సిమెంట్ ఆవరణలో సోమవారం జరిగిన కార్మికుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార ్యవర్గసభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సిమెంట్ పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని, 25 శాతం బోనస్ ఇవ్వాలని, 5 సంవత్సరాలు సర్వీస్ దాటిన వారిని పర్మినెంట్ చేయాలని, సిక్ లీవులు ఇవ్వాలని, రెస్ట్‌రూం, అన్ని వసతులు కల్పించాలని కోరారు. కార్మికుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. రెయిన్ ఇండస్ట్రీయస్, ప్రియా సిమెంట్ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య నాయకులు వట్టెపు సైదులు, శీలం శ్రీను, సోమగాని ప్రకాశరావు, పసుపులేటి లక్ష్మయ ్య, పొలిశెట్టి నాగేశ్వరరావు, తీగల శ్రీను, అజాముద్దీన్, వీరబాబుతో పాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి జూన్ 24 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక ్ష్మినరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమ ంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌క ుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభా చార్యులు, బదరీ నారాయణచార్యులు, లక్ష్మినరి ్సంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు పంపిణీ

నేరేడుచర్ల జూన్ 24 ప్రభాతవార్త




నేరేడుచర్ల మండలం దాచారం ప్రాథమిక పాఠశాలలో సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ల యన్స్ క్లబ్ ఆధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు యడవెల్లి సత్యనారాయణరెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని పేద పిల్లలకు నోటు పుస్త కాలు, పెన్సిల్స్‌ను లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అందించడం సేవే మార్గంగా లయన్స్‌క్లబ్ పని చేస్తుందని తెలిపారు. నేరేడుచర్ల మండలంలో లయన్స్‌క్లబ్ ప్రభుత్వ పా ఠశాలల్లో పేద పిల్లల కోసం ఎల్లవేళలా సేవలను అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు గుండ్రెడ్డి సైదిరెడ్డి, చిలకరాజు శ్రీను, పాఠశా ల సిబ ్బంది వెంకటేశ్వర్లు, గ్రామ, పురప్రముఖులు హరీష్, సాయం సైదులు, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలలో స్పందన ప్రభంజనం

నేరేడుచర్ల జూన్ 24 ప్రభాతవార్త

నేడు ప్రకటించిన ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలలో ఎంపిసిలో బండ పూజిత రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్‌రెడ్డిలు తెలిపారు. పట్టణంలోని స్పందన జూనియర్ కళాశాలకు చెందిన ఎంపిసి మొదటి సంవత్సరం విద్యార్ధిని బండ పూజిత 466/470 మార్కులు సాదించి స్టేట్ ర్యాంక్ సాధించింది అని తెలిపారు. రాష్ట్ర స్థాయి అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినికి కళాశాల అధ్యాపకులు అనంతుల ఆంజనేయులు, నగేష్, శ్రీనివాసచారి, పరంజి ప్రబాకర్, శ్రీధర్, లింగారెడ్డి, సతీష్‌లు అభినందనలు తెలిపారు.

# శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

మేళ్లచెరువు జూన్ 24 ప్రభాతవార్త

స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరి గాయి. ఈ కార్య క్రమాలో ్ల ఆలయ చైర ్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సి ంహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ద్వారా రైతులు రుణాలు తీసుకోవాలి

## మేనేజర్ యశ్వంత్

*తిరుమలగిరి సాగర్, జూన్ 24, ప్రభాతవార్త:*

రైతులు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ద్వారా వ్యవసాయ రుణాలు తీసుకోవాలని బ్యాంకు మేనేజర్ యశ్వంత్ అన్నారు. సోమవారం తిరుమలగిరి సాగర్ మండల పరిధిలోని కొంపెల్లి గ్రామంలో వ్యవసాయ రుణాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వ్యవసాయ రుణాలు, ట్రాక్టర్ లోన్లు, ఎడ్యుకేషన్ లోన్లు తదితర రుణాలను గవర్నమెంట్ స్కీమ్ అయిన ఎన్‌ఎల్‌ఎం, పీఎంఎఫ్ ఎంఈ సబ్సిడీ లోన్లు అందిస్తున్నట్లు అయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి,



అనుముల శ్రీను, గాలి ప్రభాకర్‌రెడ్డి, రాజు, రాజేష్, బాలు తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి

## ప్రత్యేక అధికారి ఏడిఏ రామారావు నాయక్

*శాలిగౌరారం ప్రభాతవార్త:*




సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ఎంపీడీవో అధ్యక్షతన ప్రత్యేక అధికారి ఏడిఏ రామారావు నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ప్రజావాణి యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామాలలో ఉన్న ప్రజా సమస్యలు మండల ప్రజావాణిలో పరిష్కరించబడతాయి. మండలంలోని వివిధ గ్రామాల నుండి 44 దరఖాస్తులు రావడం జరిగిందని మండల ప్రత్యేక అధికారి ఏడిఏ రామారావు నాయక్ తెలిపారు. గ్రామాలలోని ప్రజల సమస్యలను మండలంలోని పరిష్కరించుకోవడం కోసం ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, వచ్చిన దరఖాస్తులలో ఎక్కువ శాతం ధరణి సమస్యలు ఉన్నాయని, తర్వాత స్థానంలో గృహ జ్యోతి పథకం ద్వారా జీరో కరెంటు బిల్లు వచ్చే పథకంతో పాటు సబ్సిడీ గ్యాస్ రాకపోవడం వంటి సమస్యలు రావడం జరిగిందని తెలిపారు. ఇదేవిధంగా ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని ప్రజల యొక్క సమస్యలు జిల్లా కేంద్రానికి వెళ్లకుండా ఎక్కడ పరిష్కారం కొరకు దరఖాస్తు చేసుకుంటే 15 రోజులలో సమస్యలను మండలాధికారులు పరిష్కారిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అన్వర్ హుస్సేన్, ఎంపీడీవో రేకల లక్ష్మయ్య, మండల వైద్యాధికారి సూర్య శిల్ప, ఎంపీఓ పద్మ, ఏపీఎం జానకి, విద్యుత్ ఏఈ శ్రీధర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యమే ప్రజావాణి

## ఆర్‌డివో శ్రీనివాసరావు

*త్రిపురారం,24జూన్,ప్రభాతవార్త:*



ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజావాణి కార్యక్రమమని, ఈ కార్యక్రమాన్ని పారదర్శకతతో జవాబిదారితనంతో నిర్వహించాలని మిర్యాలగూడ ఆర్డీవో జి.శ్రీనివాసరావు అఅన్నారు. స్థానిక రైతు వేదికలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో వివిద శాఖల మండల స్థాయి సమన్వయంతో వ్యవహరించి ధరఖాస్తుల స్వీకరణ,అన్‌లైన ప్రక్రియ,ప్రతి ధరఖాస్తుదారునికి విధిగా నెంబరింగ్ ఇవ్వడంతోపాటు వారి సమస్య పరిష్కారంలో ప్రభుత్వం చూపిన మార్గాన్ని వారి పరిధిలో తెలియజేయాలన్నారు. అంతకుముందు ఎంపిడివో అనుముల పాండమ్మ ఆధ్వర్యంలో ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని ఎంపిడివో విజయకుమారి ,తహసీల్దార్ గాజుల ప్రమీలలు మండల స్థాయి అధికారులతో కలిసి ప్రారంభించారు.ఉదయం 10:30నుండి మద్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖనుండి 16,పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ నుండి 19 ధరఖాస్తులను స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పీ డిప్యూటి సిఈవో,మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్ణీత సమయంలో,నిర్ధేశిత ప్రదేశంలో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ మార్గదర్శకాలమేరకు మండల స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలను నిర్ణీత కాల పరిమితిలో పరిష్కరించి సమాచారం ధరఖాస్తుదారులకు తెలియజేస్తామన్నారు.ఆర్జీదారులు తమ సమస్యలను సమగ్రంగా తెలియజేస్తూ అవసరమైన ధృవపత్రాలను జత చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపివో కోడిరెక్క రాజేందర్, ఏవో పార్వతి చౌహాన్, ఏఈలు గార్లపాటి వెంకట్‌రెడ్డి,నాగిళ్ల రవీందర్‌రెడ్డి,బోడ మోహన్ గాంధీ,ఏపిఎం అశోక్ కుమార్, ఏపివో శ్యామల, ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్, ఏఈవోలు క్రాంతి,ఎల్.స్వాతి, నాగరాజు, స్వాతి, పంచాయతీ కార్యదర్శులు ,తదితరులు ఉన్నారు.

# కెనరా బ్యాంక్ సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి

*తుంగతుర్తి, జూన్ 24 ప్రభాతవార్త:*

కెనరా బ్యాంకు సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలోకి తేవాలని కెనరా బ్యాంకు డివిజనల్ మేనేజర్ అభినవ్ గుప్తా వెల్లడించారు. సోమవారం మండల కేంద్రంలో ఈగ లక్ష్మయ్య నూతన గృహంలో కెనరా బ్యాంకు సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుకు కావాల్సిన నూతన వనరులను మొత్తం నూతన హౌస్‌లో పొందుపర్చిన లక్ష్మయ్యను అభినందించారు. గడిచిన 20 సంవత్సరములు సేవలందించి 160కోట్ల పైచిలుకు టర్నోవర్ బ్యాంకు సాధించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో నూతన ఏటీఎం, 200మందికి పైచిలుకు బ్యాంకు వినియోగదారులకు లాకర్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. వినియోగదారులు పూర్తిగా ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్ రవి నాయక్, సిబ్బంది అశోక్, నవీన్, వెంకన్న, వినియోగదారులు పాల్గొన్నారు



# తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# చిన్నారుల మొదటి బడి అంగన్వాడీ -మిర్యాలగూడె ఎమ్మెల్యే బిఎల్ఆర్

*వేములపల్లి ప్రభాతవార్త:*



చిన్నారుల మొదటి బడి అంగన్వాడీలో టీచర్లు చిన్నారులకు మొదటి గురువుగా విద్యాబద్ధులు నేర్పించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. సోమవారం వేములపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే బీఎల్ఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పాట పాటలతో కూడిన విద్యను అందించడం కాకుండా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన పౌష్టికాహారాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరు అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే బీఎల్ఆర్‌ను శాలువా కప్పి సన్మానించి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, జడ్పీటీసీ ఇరుగు మంగమ్మ వెంకటయ్య, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని శశిధర్ రెడ్డి, ఎంపీటీసీలు చల్లబట్ల చైతన్య, ప్రణీత్ రెడ్డి, పల్లా వీరయ్య, పిఏసిఎస్ఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

*త్రిపురారం,24జూన్,ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన నలపరాజు బాలయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని సోమవారం స్థానిక తాజా మాజి సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి , దహన సంస్కారాల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద కుంటాబానికి చెందిన మృతుని కుటుంబానికి ఎల్లవేళలా తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.ఆయన వెంట అనుముల బాలయ్య,అశోక్,వెంకన్న, మల్లయ్య, శీను,తదితరులు ఉన్నారు.

# జనగామ కలెక్టరేట్‌లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం..!

## - ఆత్మహత్యాయత్నంతో ఉలిక్కిపడ్డ ప్రాంగణం..!!

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తాము బతికున్నా చనిపోయారని తమ భూమిని పాలోళ్లు ఇతరులకు పట్టా చేశారని, తమ భూమి తమకు ఇప్పించాలని జనగామ జిల్లాకేంద్రానికి సమీపాన గల పసరమడ్ల గ్రామానికిచెందిన నిమ్మల నర్సింగరావు



అనేయువకుడు పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలో నెలకొంది. సంఘటనకు సంబంధించిన బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. జనగామ మండలం పసరమడ్ల గ్రామానికి చెందిన నిమ్మల నర్సింగరావు, లక్ష్మయ్య లకు జనగామ మండలంలో వంశపారంపర్యంగా నర్సింగరావుకు 7.29గుంటలు, లక్ష్మయ్యకు 7.20గుంటలు భూమి ఉందన్నారు. బతుకుదెరువుకోసం నర్సింగరావు ములుగు జిల్లాలో పనిచేస్తు అక్కడే ఉంటుండగా, లక్ష్మయ్య లింగాలఘణపురం మండలం సిరిపురం గ్రామానికి ఇల్లరికం వెళ్లాడని, వీరిద్దరికి చెందిన భూమిని వీరి పాలోళ్లు అయిన నిమ్మల యాదగిరి, నిమ్మల నర్సయ్య, నిమ్మల ఎల్లయ్య, నిమ్మల పాండు 2009లో కొంత భూమిని, 2016-17లో మిగిలిన భూమిని అక్రమంగా తాము బతికి ఉన్నప్పటికీ చనిపోయారంటూ తమ భూమిని ఇతరులకు పట్టా చేశారని బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు. కాగా, ఈవిషయమై



గతంలోకూడా పలుమార్లు తహసీల్దార్‌కు, కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లినా ఎవరూ పట్టించుకోలేదని ఆరోపించారు. అదేవిషయమై సోమవారం జనగామ కలెక్టర్ ప్రజావాణిలో దరఖాస్తు ఇవ్వగా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లేనందున భూ సమస్య పరిష్కారం కావడం లేదని, తమ పిటీషన్ తీసుకోలేదన్నారు. దీంతో బాధితుడు నర్సింగరావు జనగామ కలెక్టరేట్‌పైన బ్యానర్ కట్టి పురుగులమందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడగా వెంటనే స్పందించిన పోలీసులు పైకిఎక్కి నర్సింగరావును పట్టుకుని కిందికి దించి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



**-గతంలోనూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన నర్సింగరావు..:**

తమ భూమివిషయంలో గతంలో 2021, డిసెంబరు 20వ తేదీన జనగామ పాత కలెక్టరేట్ ముందు డీజిల్ ఒంటిపై పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అదేవిధంగా 2022, సెప్టెంబరు 19వ తేదీన జనగామ నూతన కలెక్టరేట్‌ముందు కూడా డీజిల్ ఒంటిపై పోసుకుని ఆత్మహత్యా ప్రయత్నం చేశాడు.

**- నర్సింగరావుపై చట్టపరమైన చర్యలకు పరిశీలన..:**

సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం భవన సముదాయంపైకి ఎక్కి ఆత్మహత్యాయత్నం చేసిన నిమ్మల నర్సింగరావు విషయమై చట్టపరమైన చర్యలకు పరిశీలిస్తున్నట్లు కలెక్టరేట్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నిమ్మల నర్సింగరావు తన పూర్వీకుల ఆస్తి పసరమడ్ల గ్రామశివారు 159,160,156,231/డి, 248, 268, 280లో తమ ముత్తాత అయిన కీ.శే.నిమ్మల మైసయ్య యిస్సాకు గల విస్తీర్ణం 8ఎకరాల 16గుంటల భూమి విషయమై గతంలో ఆర్జీ సమర్పించుచు ఈ భూమిలో నిమ్మల ఎల్లయ్య, నిమ్మల పాండు విస్తీర్ణం 3ఎకరాల 20గుంటలు 2017లో అక్రమంగా పట్టాదారు పాసుపుస్తకం పొందారని ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. కానీ పూర్వీకుల భూమివిషయంలో నిమ్మల పాండు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు జనగామలో ఓఎస్ నెం.91 ఆఫ్ 2021ద్వారా నిమ్మల నర్సింగరావు ఇతరులపై దావా వేయగా నిమ్మల పాండు కు ఇంజంక్షన్ ఉత్తర్వు మంజూరు చేయబడిందని, ప్రస్తుతం ఈ వివాదం సివిల్‌కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్నందున ఇటి పట్టా భూమి పూర్వీకుల ఆస్తికి సంబంధించిన విషయం అయినందున వివాద పరిష్కారం రెవన్యూశాఖ పరిధిలో లేదని, సివిల్‌కోర్టు ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని లేదా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా దావా వేసుకోవాలని 2021లోనే నిమ్మల లక్ష్మయ్య, నిమ్మల నర్సింగరావులకు తెలిపినా పదేపదే ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పిస్తు పలుమార్లు ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారన్నారు. ఈవిషయమై సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఆత్మహత్యాయత్నం చేసినందుకు నిమ్మల నర్సింగరావుపై చట్టపరమైన చర్యలు తీసుకునే విషయమై పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న ప్రైవేటు స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

*జనగామ టౌన్, జూన్ 24 ప్రభాతవార్త :*



అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న ప్రైవేటు స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి అన్నారు. ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి మాట్లాడుతూ జనగామ జిల్లాలో కొన్ని ప్రైవేటు పాఠశాలలు అక్రమంగా ఎలాంటి అనుమతి లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్నారన్నారు. ప్రైవేటు పాఠశాలలో పాఠ్యపుస్తకాలు అమ్మడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని. పాఠ్యపుస్తుకాలు అమ్ముతున్న పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గతంలో జనగామ డీఈవోకు పలుమార్లు వినిపత్రం ఇచ్చినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కొన్నిపాఠశాలలు ఫిట్నెస్ లేకుండా స్కూల్ బస్సులను నడిపిస్తున్నారన్నారు. పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని స్కూల్ బస్సులను ఆర్‌టీఓ తనిఖీలు చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. అధిక ఫీజులు వసూలుచేస్తూ పాఠ్యస్తకాలు అమ్ముతున్న పాఠశాలలపై క్రిమినల్ కేసులు పెట్టాలని కోరారు. ఈసమస్యలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని, లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి, రాష్ట్ర ఇన్‌చార్జిని కలిసిన ఎంపీ కావ్య ఎమ్మెల్యే శ్రీహరి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఢిల్లీలోని సీఎం నివాసంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వరంగల్ ఎంపీగా అఖండ విజయం సాధించి మొదటిసారి పార్లమెంట్ సమావేశాలకు హాజరవుతూ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేయనున్న కావ్య కు సీఎం రేవంత్‌రెడ్డి, ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి శుభాకాంక్షలు తెలియచేశారు.

# కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన

*చిల్పూర్, జూన్ 24 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలంలోని రాజవరం గ్రామ శివారులో ఉన్న కేజీబీవీ 6నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఉన్న పిల్లలకు పీహెచ్ డాక్టర్స్ సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మల్కాపూర్ పీహెచ్‌సీని సందర్శించి గ్రామాలలో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని ఏఎన్‌ఎంను ఆదేశించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ కుషాలి, సూపర్‌వైజర్ మంజుల, రాణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటుషాక్‌తో దుక్కిటెద్దు మృతి

*పాలకుర్తి, జూన్ 24 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం విస్నూర్ గ్రామంలో 11కేవి వైర్ తెగిపడడంతో రైతు పోలాస అనిల్‌కు చెందిన రూ.60వేల విలువగల దుక్కిటెద్దు మృతిచెందింది. వెంటనే ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం అందించాలని కుటుంబ సభ్యులు ఆవేదనతో వ్యక్తంచేశారు.

# ప్రధానోపాధ్యాయుడిని అడ్డుకున్న గ్రామస్తులు

*రఘునాథపల్లి, జూన్ 24 ప్రభాతవార్త :*

మండలంలోని కోమల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్న నరసింహులును విధులకు హాజరు కాకుండా గ్రామస్తులు అడ్డుకున్నారు. సైకో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు, విద్యార్థులపట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతోపాటు మతిస్థిమితం సరిగా లేని వ్యక్తిగా వ్యవహరిస్తు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు స్థానికుల దృష్టికి రావడంతో సైకో ప్రధానోపాధ్యాయుడు వద్దే వద్దు.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ముద్దు అంటూ పెద్దఎత్తున నినాదాలుచేస్తూ స్కూల్ గేట్ ముందు ఆందోళన చేపట్టి ప్రధానోపాధ్యాయుడిని అడ్డుకున్నారు. ఈసందర్భంగా గ్రామస్తులు పాఠశా ఉపాధ్యాయులతో చర్చింగా ప్రధానోపాధ్యాయుడు వ్యవహరిస్తున్న తీరు విధులకు భంగం కలిగించడంతోపాటు మతిస్థిమితం లేని వ్యక్తిగా ప్రవర్తిస్తున్నాడని ఉపాధ్యాయులు తెలిపినట్లు గ్రామస్తులు తెలిపారు. గతంలో జనగామ ధర్మకంచలోని ప్రభుత్వ పాఠశాలలో ఇదే తీరుగా వ్యవహరించినట్లు గ్రామస్తులకు తెలిసినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గి పాఠశాలలు మూతపడే ప్రమాదం ఉందని, ఇప్పటికైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించి హెచ్ఎంను వేరే పాఠశాలకు బదిలీచేసి కొత్త హెచ్ఎంను పాఠశాలకు పంపించాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేనిపోంలో సైకో ప్రధానోపాధ్యాయుడిని విధులకు రాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. మాజీ సర్పంచ్‌లు బండి యాదగిరి, వల్లాల అశోక్, తాళ్లపల్లి చంద్రయ్య, బొల్లపల్లి మధుసూదన్, సుల్తాన్ నరసింహారెడ్డి, నాయకులు తాటికొండ వెంకటేష్, మేకల మురళి, బందకు మారస్వామి, కన్నారపు రాములు, మేకల అజయ్, బొల్లపల్లి వెంకటస్వామి, యూత్‌నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

*రఘునాథపల్లి, జూన్ 24 ప్రభాతవార్త :*



మండలకేంద్రానికి చెందిన ఫోటోగ్రాఫర్ గందె ప్రదీప్ గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈవిషయం తెలుసుకున్న రఘునాథపల్లి మండల పోటోగ్రాఫర్ అసోసియేషన్ రూ.5వేలు ఆర్థికసాయం చేసి అండగా నిలిచారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు ముప్పిడి సాంబ, జిల్లా ఉపాధ్యక్షులు కొన్న సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గంధ్ర నవీన్, జిల్లా ఆర్గనైజర్ రాసమల్ల మల్లేష్, కన్వీనర్ కొయ్యదరాజు, పిట్టల మహేష్, సతీష్, ముసిపట్ల ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి





ప్రజల సమ్యలను వెంకనే పరిష్కరించాలి

అధికారులకు దిశానిర్ధేశం

అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**చింతపల్లి, 24జూన్, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే మండల ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం చింతపల్లి ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజలనుండి ధరఖాస్తులను స్వీకరించి అధికారులకు దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో ప్రజలు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేవిదంగా ఇటీవల ప్రజా పాలన కార్యక్రమంలో నిరుపేదలకు అర్హులూన వారి నుండి ధరకాస్తులు స్వీకరిచండం జరుగుతుందని ,నిజమైన లబ్దిదారుడు నష్టపోకుండా ఉండే విదంగా ప్రజావాణి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. అందుకోసం గ్యాస్ కనెక్షన్‌లు, వృద్ధాప్య ఫించన్లు, వికలాంగుల, వితంతు పెన్షన్లు , అక్షర జ్యోతి దీప పథకం ,ఉచిత విద్యుత్, రైతు రుణమాఫి ,రేషన్ కార్డులు ఆధార్ కార్డులు తదితర విషయాలపై నిరుపేదలకు అందించేవిదంగా సేకరించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఇప్పటికే రాష్టంలో చాలావరకు బభూ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, విటిని పరిష్కరించడం కోసం, అదేవిదగా గ్రామాల్కోల ఎలాంటి భూసమ్యలు ఉన్నా ప్రజావాణిని ఉపయోగించుకోవాలని ప్రజలకు తెలిపారు. దరణి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, ఎక్కడి భూ సమస్యలు అక్కడే ఉన్నాయని గుర్తు చేశారు. రాష్టం అభివృద్ది జరగాలంటే ముఖ్యంగా గ్రామాలు అభివృద్ది చెందాలన్నారు. వీటికి గ్రామంలో పని చేసే గ్రామ పంచాయతీ కార్యదర్శులే ముఖ్య పాత్ర వహించాలన్నారు. గ్రామాల్లో ఆసరా పింఛన్, కొత్త రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో ఎలాంటి సమస్యల ఉన్నా వాటి ఎలా పరిష్కారం చేస్తున్నారని గ్రామ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్య ఉన్నా వాటిని మండల అధికారుల దృష్టికి పంచాయతీ కార్యదర్శులు తీసుకురావాలని కలెక్టర్ గుర్తు చేశారు. ఈ ప్రజావాణిపై ప్రజలకు అవగాహన కల్పించి సమస్యలు పరిష్కరించేవిదంగా మండల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం ఉంటుందని ,ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీరాములు, ప్రత్యేక అధికారి సక్కుబాయి, తహసీల్దార్ విజయకుమారి, ఎంపిడివో సుజాత, ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ హనుమంతుకే జండగే



**భువనగిరి ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిచ్చి వేగంగా పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 96 ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖ 73, ఉపాధి కల్పన 3, ఏద్యాశాఖ 4, పంచాయతీ శాఖ 2, పౌర సరఫరాలు 2, గురుకుల పాఠశాల 2, అటవీ శాఖ 1, గ్రామీణాభివృద్ధి శాఖ 1, ల్యాండ్ రికార్డు 1, ఎంపీడీఓ 1, వైద్య శాఖ 1, మత్స్యశాఖ 1, విద్యుత్ శాఖ 1, మున్సిపాలిటీ 1, ఎస్‌సి సంక్షేమం 1, మహిళా శిశు సంక్షేమం నుంచి ఒక ఆర్జి చొప్పున ప్రజల నుంచి ప్రజావాణిలో దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు పి.బెన్షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, కలెక్టరేట్ ఎఓ జగన్మోహన్ ప్రసాద్, కలెక్టరేటు సూపరింటెండెంట్ పార్ధసారధి, జిల్లా అధికారులు ఉన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సన్ ప్రీత్ సింగ్

**ప్రభాతవార్త, సూర్యాపేట:** జిల్లా ఎస్పీగా సోమవారం సన్ ప్రీత్ సింగ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలో శాంతిభద్రత రక్షణ, పౌరుల రక్షణకు జిల్లా పోలీసు శాఖ పటిష్టంఠ పని చేస్తుందని తెలిపారు. జిల్లాలో నేరాల తీరుతెన్నులు, సమస్యలపై ఎక్కువగా దృష్టి పెట్టి వాటి నివారణకు కృషి చేస్తాం అన్నారు. అనంతరం అదను ఎస్పి నాగేశ్వరరావుతో కలిసి జిల్లాలో ఉన్న డీసీపీలు, సీఐలు, ఎస్ఐలతో సమావేశం నిర్వహించారు. ప్రజలకు పోలీసు సేవలు అందించడంలో పలు ఆదేశాలు ఇచ్చారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా పోలీసు అధికారులె ఏస్పీకి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నాగేశ్వరరావు, ఆర్ముడు అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, డీఎస్పీలు రవి, శ్రీధర్ రెడ్డి, మట్టయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.









## హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలో అభివృద్ధికై రూ.7 కోట్లు మంజూరు



సంబంధిత అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష

పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం

**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 24 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ మున్సిపాల్టి పరిధిలో అభివృద్ధికై రాష్ట ప్రభుత్వం రూ.7 కోట్లు మంజూరు చేసింది. ఈ విషయంలో సోమవారం హైద్రాబాద్‌లో నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్, సిడిఎంఎ దివ్య, ఇతర మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ మునిస్సాల్టీ పరిధిలో గోవిందపురం వద్ద ఊరచెరువు నుండి నీళ్లు వెళ్లే వాగుపై బ్రిడ్డి నిర్మాణం కోసంరూ.2 కోట్లు, అలాగే దోభిఘాట్‌కు రూ.2 కోట్లు, మెయిన్ రోడ్డు నుండి ఎన్‌జివో కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణానికి రూ.40 లక్షలు, అలాగే పట్టణంలోని టీచర్స్ కాల నీ ప్రధాన రహదారికి రూ.40 లక్షలు, అలాగే ఎన్ఎస్పీ క్యాంపులో లింక్ రోడ్డు నిర్మాణానికి రూ.40లక్షలు, లింగగిరి రోడ్డులో ఉన్న హిందు స్మశానవాటిక మహా ప్రస్థానానికి రూ.50 లక్షలు, ఈద్గా అభివృద్ధి కోసం రూ.52 లక్షలు, పట్టణ మున్సిపాల్టీలోని 1, 7, 8, 9 స్మశానవాటికలకు రూ.70 లక్షలు మంజూరయ్యాయ ని తెలిపారు. ఈ పనుల కోసం విడుదలైన నిధుల విషయంలో అధికారులు వెంటనే పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసి హుజూర్‌నగర్ మున్సిపాల్టిని అభి వృద్ధి చేయాలని కోరారు. అలాగే ఈ పనులలో కాంట్రాక్టర్లు నాణ్యతతో నిర్మించేలా అధికారులు తగు చర్యలు తీసుకోని అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు.

## నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ నూతన కమిటి ఎన్నిక

చైర్మన్‌గా విజయలక్ష్మి, వైస్ చైర్మన్‌గా సురేష్‌రెడ్డి





**నేరేడుచర్ల జూన్ 24 ప్రభాతవార్త :** నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీని వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.రఘునందన్‌రావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మార్కెట్ కమిటి చైర మ్న్‌గా ఎా ల క్ వీ డ్ ం వ ం ం డ్ ల ం లో ని గుండ్లపహాడ్ గ్రామానికి చెందిన బెల్లంకొండ విజయలక్ష్మి, వైస్ చైర్మన్‌గా నేరేడుచర్ల పట్టణానికి చెందిన తాళ్ల సురేష్‌రెడ్డి, సభ్యులుగా కొడాలి పట్టయ్య, యల్లంచెర్వు బాల్‌రెడ్డి, షేక్ బాలసైదా, నల్లమల రాకేష్, మచ్చ శ్రీను, అ ని ా ం డ్ి మధుసూదన్‌రెడ్డి, అందె రామకృష్ణ, పగిడపాటి సైదిరెడ్డి, బాండావత్ శ్రీను, దండ సంజీవరెడ్డి, పొలిశెట్టి వినయ్ కుమార్, గుమ్మ డెల్లి సోమయ్యలను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.